# సంపాదకీయం

బుధవారం 20-08-2025

## దేశగతిని మార్చనున్న ఖనిజాలు

ఓవైపు బంగారం.. మరో వైపు పెట్రోలియం .. ఈ రెండు దేశగతిని మార్చేయబోతున్నాయి. భారత దేశం 80 శాతం పెట్రోలియం ఉత్పత్తులు దిగుమతి చేసుకుంటుంది. కేవలం 20 శాతం మాత్రమే మన దేశంలో లభిస్తోంది. అలాగే బంగారం కూడా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ప్రపంచంలో బంగారం ఎక్కువగా వినియోగించే దేశాల్లో భారత్ ఒకటి. ఈ దిగుమతుల కారణంగా మన రూపాయి విలువ తగ్గుతోంది. విదేశా మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో భారత ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోసేలా భారీ బంగారు నిల్వలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జేఎస్ఐ) గుర్తించింది. ఇది దేశ ఆర్థిక రంగంలో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో సుమారు 20 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వలు ఉన్నట్లు అంచనా. ఇది బంగారం దిగుమతులపై ఆధారపడే భారత్‌కు ఊరట కలిగించే అంశం. ఒడిశా ప్రభుత్వం ఇప్పటికే మైనింగ్ పనులను ప్రారంభించి, త్వరలో వేలం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది.జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఒడిశాలోని నాలుగు జిల్లాల్లో 20 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వలను గుర్తించింది. ఈ నిల్వలు దేశంలో బంగారం ఉత్పత్తిని పెంచి, విదేశీ దిగుమతులపై ఆధారపడే తీవ్రతను తగ్గించే అవకాశం ఉంది. భారత్ ఏటా భారీ మొత్తంలో బంగారాన్ని దిగుమతి చేస్తుంది. ఇది విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని పెంచుతుంది. అధికారిక గణాంకాలు ఇంకా అందుబాటులో లేవు. అయితే, ప్రాథమిక అంచనాల ప్రకారం బంగారు నిల్వలు 10 నుండి 20 మెట్రిక్ టన్నుల వరకు ఉండవచ్చని సూచిస్తున్నాయి. భారతదేశం మొత్తం బంగారు దిగుమతులతో పోలిస్తే ఇది చిన్నదే అయినప్పటికీ, దేశీయ బంగారు ఉత్పత్తిని పెంచే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు.ఒడిశా ప్రభుత్వం, ఒడిశా మైనింగ్ కార్పొరేషన్, ఉ ూఎ ఈ ఆవిష్కరణను వాణిజ్యీకరించడానికి వేగంగా పనిచేస్తున్నాయి. దేవ్‌ఘర్ జిల్లాలోని మొదటి బంగారు మైనింగ్ బ్లాక్ వేలానికి సిద్ధమవుతోంది. నిక్షేపం నాణ్యత, దాని మైనింగ్ సామర్థ్యాన్ని నిర్ధారించడానికి ఉ3 నుండి ఉ2 స్థాయిల వరకు వివరణాత్మక డ్రిల్లింగ్, నమూనా సేకరణ జరుగుతోంది.ఈ బంగారు నిక్షేపాన్ని వాణిజ్యపరంగా తవ్వితే, స్థానిక ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, ఉపాధి, సేవల విస్తరణకు వీలు కల్పిస్తుంది. భారతదేశం బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. ఒడిశాను ఇనుప ఖనిజం, బాక్సైట్‌లకు మాత్రమే కాకుండా బంగారు కేంద్రంగా గుర్తించవచ్చు. ఒడిశాలో ఇప్పటికే భారతదేశంలోని క్రోమైట్‌లో 96శాతం, బాక్సైట్‌లో 52శాతం ఇనుప ఖనిజ నిల్వలు 33శాతం ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా బంగారు గనులు కూడా ఈ లిస్ట్‌లోకి వచ్చి చేరాయి.దర్యాప్తు, ప్రయోగశాల విశ్లేషణ తుది నివేదిక అందాల్సి ఉంటుంది. ఆ తర్వాత సాంకేతిక కమిటీల ద్వారా వాణిజ్య సాధ్యాసాధ్యాల మూల్యాంకనం చేస్తారు. పారదర్శక వేలం, పెట్టుబడి ఆకర్షణ. పర్యావరణ, సామాజిక ప్రభావ అధ్యయనం చేస్తారు. మొత్తంమీద ఒడిశాలో ఈ బంగారు నిక్షేపాల ఆవిష్కరణ భారతదేశ మైనింగ్ వ్యూహంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించగలదు. స్థానిక ప్రజలకు ఆర్థికంగా వరం కాగలదు.స్థానిక ఉత్పత్తి ద్వారా ఈ భారం తగ్గవచ్చు. మైనింగ్ కార్యకలాపాలు స్థానికులకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి, ఒడిశా ఆర్థిక వృద్ధికి దోహదపడతాయి. ఒడిశా ప్రభుత్వం ఈ బంగారు నిల్వలను సద్వినియోగం చేసుకునేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. మైనింగ్ పనులు ప్రారంభించడంతోపాటు, త్వరలో వేలం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. పారదర్శకమైన వేలం విధానం ద్వారా సమర్థవంతమైన కంపెనీలకు మైనింగ్ హక్కులు కేటాయించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చు. ఆధునిక మైనింగ్ సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. మైనింగ్ ఆదాయాన్ని ఒడిశాలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి వినియోగించవచ్చు.భారత్ ప్రపంచంలో అతిపెద్ద బంగారం దిగుమతి దేశాల్లో ఒకటి. 2024లో భారత్ దాదాపు 800 మెట్రిక్ టన్నుల బంగారాన్ని దిగుమతి చేసినట్లు అంచనా. ఒడిశాలో 20 మెట్రిక్ టన్నుల నిల్వలు ఈ దిగుమతి భారాన్ని కొంతమేర తగ్గించవచ్చు. స్థానిక ఉత్పత్తి ద్వారా విదేశీ మారక ఖర్చు తగ్గడం వల్ల రూపాయి విలువ స్థిరీకరణకు దోహదం చేస్తుంది. స్థానిక ఉత్పత్తి పెరిగితే, దేశీయ మార్కెట్లో బంగారం ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. భవిష్యత్తులో అధిక ఉత్పత్తి సాధ్యమైతే, భారత్ బంగారం ఎగుమతి దేశంగా మారే అవకాశం ఉంది.

# ఐటీ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ




( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

**-నేడు భారత మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి**

రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారింది. స్థానిక సంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు కూడా రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే... భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరియు ఫిరోజ్ గాంధీ ల పెద్ద కుమారుడు రాజీవ్ గాంధీ, భారతదేశ 7వ ప్రధానమంత్రి (గాంధీ - నెహ్రూ కుటుంబము నుండి మూడవ వాడు). 1984 , అక్టోబరు 31 న తల్లి మరణముతో ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989 , డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి అయిన అతి పిన్న వయస్కుడు. శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు(ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు. 1944వ సంవత్సరంలో ఇందిరాగాంధీ - ఫిరోజ్‌గాంధీ దంపతులకు పెద్ద కుమారునిగా ఆగస్టు 20,1944న రాజీవ్ గాంధీ జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని డెహ్రాడూన్‌లో పూర్తి చేసిన రాజీవ్, ఉన్నత విద్యాభ్యాసం ఇంగ్లండ్‌లో పూర్తి చేశారు. తరువాతి కాలంలో తను అత్యంత అభిమానించే 'ఫ్లైయింగ్' రంగంలో శిక్షణ పొందిన రాజీవ్‌గాంధీ, ఇండియన్ ఎయిర్ లైన్స్‌లో పైలట్‌గా తన ఉద్యోగజీవితాన్ని ప్రారంభించారు. ఇంగ్లండ్‌లో చదువుతున్న సమయంలోనే రాజీవ్ ఇటాలియన్ యువతి అయిన సోనియాను ప్రేమించడం, తరువాతి కాలంలో పెళ్ళి చేసుకోవడం జరిగింది. మొదట్లో ఇందిరాగాంధీ రాజకీయ వారసుడుగా సంజయ్‌గాంధీనే అని అందరూ భావించారు. అదే విధంగా రాజకీయ వ్యవహారాలలోనూ, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలోనూ, పరిపాలనా వ్యవహారాలలోనూ సంజయ్‌గాంధీ జోక్యం అధికంగా వుండేది. రాజీవ్‌గాంధీ మాత్రం చిన్ననాటి నుండి రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి కనబరచేవారు కాదు. అందుకే రాజీవ్ తనకిష్టమైన రంగంలో ప్రవేశించి పైలెట్‌గా ఉద్యోగం చేయనారంభించారు. 1980వ సంవత్సరంలో ఒక ప్రమాదంలో సంజయ్‌గాంధీ మరణించారు. దాంతో ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీని తన రాజకీయవారసునిగా చేయాలని భావించి రాజీవ్‌ను పరిపాలనా వ్యవహారాలలో తనకు తోడుగా వుండమని కోరడం జరిగింది. భార్య సోనియాగాంధీ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, తల్లి కోరిక మేరకు రాజీవ్‌గాంధీ రాజకీయరంగ ప్రవేశం చేశారు. 1984వ సంవత్సరం అక్టోబర్ నెలలో తన అంగరక్షకుల చేత ఇందిరా గాంధీ హత్య గావించబడడంతో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోవడంతో చాలాకాలంపాటు రాజకీయాలకు దూరంగా వుండటం, అనుభవం లేకపోవడం వంటి కారణాల వల్ల రాజీవ్‌గాంధీ ఎక్కువ కాలం పరిపాలన సాగించలేడని అందరూ భావించారు. కానీ, వారందరి నమ్మకాలను వమ్ము చేసే విధంగా రాజీవ్ పూర్తికాలం పదవిలో కొనసాగడమేకాక, పరిపాలనా పరంగా పలుమార్పులు తీసుకురావడమేకాక, ఆధునిక రీతికి తగ్గట్లుగా పాలించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు రాజీవ్. భారతదేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అత్యంత పిన్నవయస్కునిగా చరిత్ర సృష్టించారు రాజీవ్‌గాంధీ. ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న మార్పులకనుగుణంగా భారతదేశాన్ని ముందుకు నడిపించిన సమర్థనాయకుడు రాజీవ్‌గాంధీ. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగ ఆవశ్యకతను, భవిష్యత్తులో అది పోషించబోయే పాత్రను ముందుగానే ఊహించిన రాజీవ్ గాంధీలోని దార్శనికుడు, ఆ రంగానికి ప్రాధన్యమిచ్చాడు. కానీ, 'బోఫోర్స్' కంపెనీ నుండి ఆయుధాలు కొనడంలో భారీ అవకతవకలకు పాల్పడ్డారని అవినీతి ఆరోపణలు రాజీవ్‌గాంధీ ఎదుర్కోవడం వంటి కారణాల వల్ల 1989వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఎదుర్కోవలసి వచ్చింది. వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా 'జనతాదళ్' ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ పూర్తికాలం కొనసాగలేకపోయింది. దాంతో 1991వ సంవత్సరం లో మళ్ళీ ఎన్నికలు రావడం జరిగింది. ఆ ఎన్నికల్లో రాజీవ్ గాంధీకి అనుకూల సూచనలు కనపడ్డాయి. 1991వ సంవత్సరం మే21వ తేదీన తమిళనాడులో 'శ్రీ పెరంబుదూర్' కు ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన రాజీవ్‌గాంధీ సభావేదికవైపుగా వెళుతుండగా ఎల్.టి.టి.ఈ 'ఆత్మాహుతిదళం' కు చెందిన మహిళ ఆయనకు దండ వేయడానికి వచ్చి బెల్టుబాంబు పేల్చడంతో రాజీవ్‌గాంధీ అక్కడికక్కడే మరణించారు. రాజీవ్ శరీరం ముక్కలు ముక్కలు కాగా, ఆయన కాలిబూటునే వచ్చింది. అంతకు ముందు రాజీవ్ ప్రధానిగావున్న సమయంలో శ్రీలంకలో ఎల్.టి.టి.ఈ తో పోరాటానికి భారతసైన్యాన్ని పంపడానికి వ్యతిరేకంగా ఎల్.టి.టి.ఈ టైగర్లు యీ విధంగా రాజీవ్‌గాంధీని హత్యచేసి పగ తీర్చుకున్నారు. రాజీవ్ మరణాంతరం భారతదేశ విశిష్ట పురస్కారమైన భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం 1991లో ప్రకటించింది. ఈయన వర్ధంతి రోజైన మే 21నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుంది.

# భారీగా తగ్గనున్న మెడికల్ కేర్ ప్రొడక్ట్స్

ముంబై, ఆగస్టు 19, భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయ పతాకం ఆవిష్కరించిన ప్రధాని నరేంద్రమోదీ.. భారత ప్రజలకు ఒక హామీ ఇచ్చారు. దీపావళికి డబుల్ ధామాకా ఇస్తామని ప్రకటించారు. జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) విధానంలో కీలక సంస్కరణలను ఈ దీపావళి నాటికి అమలు చేస్తామని తెలిపారు. ఈ సంస్కరణలు సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు, మధ్య మరియు చిన్న తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలకు) ఊరట కలిగించనున్నాయి. ఈ మార్పుల ద్వారా రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గనున్నాయని, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే విధంగా జీఎస్టీ వ్యవస్థ సరళీకరణ జరుగుతుందని మోదీ సూచించారు.ప్రధానమంత్రి మోదీ ప్రకటన ప్రకారం, జీఎస్టీ విధానంలో "తదుపరి తరం సంస్కర ణలు" (జీఎస్టీ 2.0) ఈ దీపావళి నాటికి అమలులోకి వస్తాయి. ప్రస్తుత జీఎస్టీ నిర్మాణంలో ఐదు పన్ను స్లాబ్‌లు (0%, 5%, 12%, 18%, 28%), విలాసవంతమైన, హానికర వస్తువులపై అదనపు సెస్ ఉన్నాయి. సంస్కరణలతో స్లాబ్‌లు సరళీకరించను న్నారు. దీంతో ప్రస్తుత 12% స్లాబ్‌ను రద్దు చేసి, ఈ స్లాబ్‌లోని వస్తువులను 5% లేదా 18% స్లాబ్‌లకు బదిలీ చేయాలనే ప్రతిపాదన ఉంది. దీనివల్ల జీఎస్టీ నిర్మాణం సరళమవుతుంది. రోజువారీ వినియోగ వస్తువులు, గృహోపకరణాలు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లను తగ్గనున్నాయి. 28% స్లాబ్‌లోని వస్తువులలో 90% వస్తువులు 18% స్లాబ్‌కు, 12% స్లాబ్‌లోని 99% వస్తువులు 5% స్లాబ్‌కు మారే అవకాశం ఉంది. విలాసవంతమైన మరియు హానికర వస్తువులపై విధించే కంపెన్సేషన్ సెస్‌ను 40% ఏకరీతి రేటుగా మార్చాలని ప్రతిపాదన. ఇది ప్రస్తుత సెస్ రేట్లను (1% నుంచి 290% వరకు) సరళీకరిస్తుంది. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సమస్యలను పరిష్కరించడానికి ఇన్‌వర్టెడ్ డ్యూటీ నిర్మాణాన్ని సరిచేయడం, రిఫండ్ ప్రక్రియలను సరళీకరించడం లక్ష్యంగా ఉంది.ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వస్తువుల జాబితాను పేర్కొనకపోయినప్పటికీ, నిపుణుల అంచనాల ప్రకారం.. కొన్ని రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండీషనర్లు, ఇతర గృహ వినియోగ ఉత్పత్తులపై 28% నుంచి 18%కి జీఎస్టీ తగ్గవచ్చు. ఫ్రూట్ జ్యూస్‌లు, బటర్, చీజ్, కండెన్స్‌డ్ మిల్క్, డ్రై ఫ్రూట్స్, సాసేజ్‌ల వంటి ఉత్పత్తులు 12% లేదా 28% నుంచి 5% లేదా 18% స్లాబ్‌కు మారవచ్చు. మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, గాజ్, బ్యాండేజ్‌లు, డయాగ్నస్టిక్ కిట్‌ల వంటి ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గే అవకాశం ఉంది. ఆరోగ్య, జీవన బీమా ప్రీమియంలపై ప్రస్తుత 18% జీఎస్టీని 12% లేదా 5%కి తగ్గించాలని చర్చలు జరుగుతున్నాయి, దీనివల్ల బీమా సేవలు మరింత అందుబాటులోకి వస్తాయి. 10 రూపాయల లోపు ధర ఉన్న ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు (షాంపూ, సబ్బు వంటి చిన్న సాచెట్‌లు) 5% స్లాబ్‌లోకి వచ్చే అవకాశం ఉంది.జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధి, సామాన్య ప్రజల జీవన నాణ్యతపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. ధరల తగ్గింపు వల్ల వినియోగం పెరిగి, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుంది. లాఫర్ కర్వ్ సిద్ధాంతం ప్రకారం, తగ్గిన పన్ను రేట్లు ఎక్కువ మందిని జీఎస్టీ వ్యవస్థలోకి తీసుకొస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సరళీకృత పన్ను విధానం, తగ్గిన రేట్లు వ్యాపార వ్యయాలను తగ్గిస్తాయి, దీనివల్ల ఈ రంగం బలోపేతమవుతుంది. అయితే పన్ను రేట్ల తగ్గింపు వల్ల ప్రభుత్వ ఆదాయంలో సుమారు 0.15% జీడీపీ నష్టం (500 బిలియన్ రూపాయలు) జరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, దీర్ఘకాలంలో వినియోగం, పన్ను వసూళ్ల పెరుగుదల ఈ నష్టాన్ని భర్తీ చేస్తుందని భావిస్తున్నారు.ఈ సంస్కరణలు దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. రెండు స్లాబ్‌ల విధానం ద్వారా వ్యాపారాలకు నియమ నిబంధనలు సరళమవుతాయి, పన్ను వివాదాలు తగ్గుతాయి. రోజువారీ వస్తువుల ధరల తగ్గింపు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. సెస్ రద్దు, రేట్ల సరళీకరణ ద్వారా దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది.

# గణేష్ మండపం... కండిషన్స్ అప్లై




హైదరాబాద్, ఆగస్టు 19, హైదరాబాద్‌లో గణేష్ మండపం ఏర్పాటు చేయడానికి కింది అనుమతులు , నిబంధనలు పాటించాలి. ఈ రోజుల్లో ప్రతి గల్లీలో ఓ మండపం పెడుతున్నారు. ఈ క్రమంలో రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పై చాలా మందికి స్పష్టత లేదు. గణేష్ విగ్రహాలనుపబ్లిక్ ప్లేస్‌లలో ఏర్పాటు చేయడానికి సంబంధిత డివిజనల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నుండి ముందస్తు రాత అనుమతి తప్పనిసరి. ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో ఇంటిమేషన్ ఫారమ్ సమర్పించాలి. అయితే అపార్టుమెంట్లలో , ప్రైవేట్ ఇళ్లల్లో పబ్లిక్ కు యాక్సెస్ లేని విగ్రహాలకు ఈ నిబంధనలు వర్తించవు. మండపం ఏర్పాటు చేసే స్థలం ప్రైవేట్ లేదా ప్రభుత్వ భూమి అయినా, ల్యాండ్‌ఓనర్ నుండి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ తప్పనిసరి. అనధికార విద్యుత్ కనెక్షన్లు నిషిద్ధం. తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఉఊఖఆఅఆ) నుండి అధికారిక విద్యుత్ కనెక్షన్ సర్టిఫికేట్ సమర్పించాలి. సీరియల్ లైటింగ్ లేదా డెకరేషన్ లైటింగ్ మండపం వెలుపల నిషిద్ధం ఒక్కో మండపంలో రెండు బాక్స్-టైప్ లౌడ్‌స్పీకర్లు మాత్రమే అనుమతిస్తారు. రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 6:00 గంటల వరకు లౌడ్‌స్పీకర్లు లేదా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లు ఉపయోగించకూడదు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం శోభాయాత్ర సమయంలో ఆఏలు ఏర్పాటు చేయడం నిషిద్ధం.నిర్వాహకులు తగిన గుర్తింపు కార్డులు, బ్యాడ్జ్‌లతో వాలంటీర్లను నియమించాలి, వీరు దర్శనం కోసం వచ్చే భక్తుల క్యూలను నిర్వహించడం, భద్రతను కాపాడడం ,ఫైర్ సేఫ్టీ చర్యలను పాటించడం చేయాలి. మండపం వద్ద 24 గంటలు కనీసం ఒక వాలంటీర్ ఉండేలా చూడాలి. సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. మండపాలు ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా లేదా పబ్లిక్ ఆర్డర్‌కు భంగం కదించకుండా ఏర్పాటు చేయాలి. శోభాయాత్రల కోసం పోలీసు క్లియరెన్స్‌లో నిర్దేశించిన రూట్‌లు, టైమింగ్‌లను ఖచ్చితంగా పాటించాలి. ఆన్‌లైన్ దరఖాస్తు కోసందరఖాస్తు చేయవచ్చు మండపం నిర్వాహకులు తమ కమిటీ వివరాలు, బాధ్యతలు వహించే వ్యక్తుల వివరాలు, ఫోన్ నంబర్‌లను మండపంలో ప్రదర్శించాలి. సమస్యలు ఎదురైతే, స్థానిక పోలీసు స్టేషన్‌ను సంప్రదించవచ్చు లేదా హైదరాబాద్ సిటీ పోలీస్ హెల్ప్‌లైన్ 8712665785ను సంప్రదించవచ్చు. గత ఏడాది అనుమతి పొందిన గణేష్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇచ్చింది. కాలనీలు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలలో మండపాలకు పోలీసు అనుమతి అవసరం లేదు, కానీ స్థానిక పోలీసు స్టేషన్‌కు ముందస్తు సమాచారం ఇవ్వాలి.

## కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక స్కాంగ్రెస్ ప్రభుత్వమా?-హరీష్ రావు

హైదరాబాద్,రెండేళ్ల పాలనలో పెండింగ్ బిల్లుల కోసం రెండు సార్లు సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా చేసే స్థితి రావడం దేశంలో ఇదే మొదటిసారి కావచ్చు. మొన్న కమిషన్లు ఇవ్వకపోతే బిల్లులు క్లియర్ చేయడం లేదని కాంట్రాక్టర్లు సచివాలయంలోని ఆర్థిక మంత్రి కార్యాలయాన్ని ముట్టడించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. అదే సచివాలయం సెకండ్ ఫ్లోర్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ముందు కాంట్రాక్టర్ల మెరుపు ధర్నా చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడంలో సీనియారిటీ పాటించకుండా, కమిషన్లు దండుకుంటున్నారు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుంది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక స్కాంగ్రెస్ ప్రభుత్వమా? ఒక మిషన్ లేదు, విజన్ లేదు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నది ఒక్కటే.. టార్గెట్ కమిషన్! ప్రభుత్వం తీరు ఇలాగే కొనసాగితే ప్రజలంతా ఏకమై ఎక్కడిక్కడ నిలదీస్తారు. తస్మాత్ జాగ్రత్తఅని హెచ్చరించారు.

# నీళ్లు - కన్నీళ్లు

అదిలాబాద్, ఆగస్టు 19, భారీ వర్షాలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అతలాకుతలం చేస్తున్నాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడిలో వాగు ఉప్పొంగడంతో రాకపోకలు కూడా సాధ్యం కావడం లేదు. వాంకిడి మండల కేంద్రంలో భారీ వర్షాల కారణంగా వాగులు పొంగిపొర్లుతున్నాయి. సోమవారం పిప్పర్ గొంది వాగు ఉధృతంగా ప్రవహించడంతో, విద్యార్థులు, గ్రామస్థులు తాడు సహాయంతో వాగును దాటారు. ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ, తమ అవసరాల నిమిత్తం ఈ సాహసం చేయాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. హుడికిలి వంతెనపైకి వరద నీరు రావడంతో తెలంగాణ - మహారాష్ట్ర మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ల్లా సిర్పూర్ మండలంలోని హుడికిలి గ్రామ సమీపంలో పెన్ గంగా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద నీరు వంతెనపైకి చేరడంతో, సోమవారం సిర్పూర్ తహశీల్దార్ రహీముద్దీన్ అన్ని రకాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని తెలిపారు. ప్రజలు ప్రయాణం చేయకుండా దారిలో కంచెలు వేసి సిబ్బందిని నియమించారు. నీటిలో మునిగిన వంతెనలను ఎవరూ దాటరాదని, ప్రమాదకర ప్రయత్నాలు చేయవద్దని అధికారులు హెచ్చరించారు. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని సిర్పూర్ టి మండలంలో హుడికిలి, వెంకట్రావుపేట పొడ్స బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం పెరిగింది. భారీ వర్షాల కారణంగా నది ఉప్పొంగి బ్రిడ్జిని తాకుతూ ప్రవహిస్తోంది. దీంతో స్థానిక తహసీల్దార్, ఆఒఖూ, ఎంపీడీఓలు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రవాణాకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పర్యవేక్షణను అధికారులు కొనసాగిస్తున్నారు. దీంతో అధికారుల ఆదేశంతో గ్రామాల్లో డబ్బు చాటింపు కార్యక్రమం చేపట్టారు. వాగులు వరదలు ఉప్పొంగి ప్రవహించే ప్రాంతాల వైపు ఎవరు వెళ్లకూడదని, వాగులు ప్రవహించే వంతెనలు దాటె ప్రయత్నం చేయవద్దనీ, సూచిస్తున్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణ కేంద్రాల్లోని రోడ్లన్నీ ఇంకా నీటిలోనే ఉన్నాయి. ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాగులన్నీ ఉప్పొంగుతున్నాయి. బెజ్జూర్ మండలంలోని సుస్మీర్ వాగు ...కారణంగా గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# నేడు ప్రపంచ దోమల దినోత్సవం




**-దోమల నివారణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ దోమల దినోత్సవాన్నిప్రతి సంవత్సరం ఆగస్టు 20 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఆరోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుతారు. దోమ.. పేరు లాగే చిన్నగా ఉంటుంది. కానీ, అది వేసే కాటుతో ఏటా లక్షలాది మరణాలు సంభవిస్తున్నాయి. ఆడ దోమ కుట్టి మలేరియా వ్యాధికి కారకురాలై.. ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టిస్తోంది. వానాకాలం వస్తే చాలు.. విజృంభిస్తూ మనుషుల ప్రాణాలు తోడేస్తోంది. ఎన్ని రకాల కాయిల్స్, మందులు వాడినా, చివరికి దోమ తెరలు కట్టుకున్నా ప్రయోజనం ఉండటం లేదంటేనే అర్థం చేసుకోవచ్చు.. పరిస్థితి ఎలా ఉందో. అయితే, ఇక్కడో విషయం చెప్పుకోవాలి. దోమల నివారణకు ప్రభుత్వ చర్యలేకాక, ప్రతి ఒక్కరూ తమ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలి. వీటి కట్టడి కోసమే ఈ రోజును ఏటా నిర్వహిస్తున్నారు.అసలు ఆగస్టు 20నే ఎందుకంటే.. మలేరియా ఆడ అనాఫలిస్ దోమ కుట్టడంతో వ్యాపిస్తుంది. మల, అరియా అనే రెండు ఇటాలియన్ పదాల కలయికతో మలేరియా అనే పదం పుట్టింది. దీనికి చెడ్డగాలి అనే అర్థం వస్తుంది. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త ఈ రోజునే కనుగొన్నారు. దీంతో ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. దోమ మనిషిని కుట్టినపుడు మలేరియా పరాన్నజీవి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఈ క్రిమి స్పోరో జాయిట్స్‌గా మారుతుంది. అవి మీరో జాయిట్స్‌గా మారి కాలేయం, ఎర్రరక్త కణాలలోకి ప్రవేశిస్తాయి. మీరోజాయిట్స్ దశలో మలేరియా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.వేపనూనెతో దోమలను ఇలా తరిమికొట్టండి...వేపనూనె, కొబ్బరి నూనెను సమపాళ్లల్లో తీసుకొని పడుకునే ముందు శరీరానికి అప్లై చేసుకోవాలి. అలా చేస్తే దాదాపు ఎనిమిది గంటల పాటు వేపనూనె ప్రభావంతో దోమలు మీ దరిచేరకుండా ఉంటాయి.దోమలను తరిమికొట్టేందుకు సహజపద్ధతులను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వేపనూనె దోమల పాలిట శత్రువు, మస్కిటో కాయిల్స్, స్ప్రేల బదులు వేపనూనెను వాడితే దోమలను నివారణ సహజ పద్ధతులతోనే సాధ్యం అవుతుందని ప్రకృతి ప్రేమికులు పేర్కొంటున్నారు. అయితే వేపనూనెను దోమల నియంత్రణకు ఎలా వాడాలో చూద్దాం. ముందుగా వేపనూనె, కొబ్బరి నూనెను సమపాళ్లల్లో తీసుకొని పడుకునే ముందు శరీరానికి అప్లై చేసుకోవాలి. అలా చేస్తే దాదాపు ఎనిమిది గంటల పాటు వేపనూనె ప్రభావంతో దోమలు మీ దరిచేరకుండా ఉంటాయి. ముఖ్యంగా వేపనూనే శరీరానికి ఎలాంటి హానీ కలిగించదు. అలాగే వేప నూనె ప్రభావంతో దోమలు ఆ ప్రదేశం నుంచి దూరమవుతాయ. అయితే ఈ విషయాన్ని ప్రముఖ జర్నల్ ఆఫ్ అమెరికన్ మస్కిటో కంట్రోల్ అసోసియేషన్ జర్నల్ ప్రచురించడం విశేషం..అంతేకాదు వేపనూనెలో యాంటీ బ్యాక్టీరియా, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్, యాండీ ప్రోటోజోల్ గుణాలు ఉన్నాయి. అలాగే వేపనూనెలో కాస్త దూదిని ముంచి ఇంట్లోని ప్రతి గదిలో నాలుగు మూలలా పెడితే దోమలు ఆ గదిలోకి రావు. అలాగే నిలువఉన్న నీళ్లలో వేపనూనెను చల్లితే దోమలు వృద్ధిని అరికట్టవచ్చు.=

# అందుబాటులోకి సిద్దిపేట రైల్వే స్టేషన్

మెదక్, ఆగస్టు 19, సిద్దిపేట జిల్లాలోనే కొమురవెల్లి మల్లన్న క్షేత్రం ఎంత ప్రసిద్ధి చెందిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక్కడ ప్రతీ సంవత్సరం పెద్ద ఎత్తున జాతరను నిర్వహిస్తారు. అది కూడా మూడు నెలల పాటు ఉంటుంది. ఈ సంవత్సరం సంక్రాంతి సమయంలో మొదలై ఉగాది వరకు నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే అక్కడకు వెళ్లాలంటే ప్రస్తుతం బస్సు కనెక్టివిటీ మాత్రమే అందుబాటులో ఉండేది. ప్రస్తుతం కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ఉన్నా.. నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో ఇక్కడ హాల్ట్ ఏర్పాటు చేయలేదు.సిద్దిపేట జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వెళ్లే భక్తులకు కేంద్ర ప్రభుత్వం ఓ శుభవార్త అందించింది. ప్రతి ఏటా మూడు నెలల పాటు జరిగే కొమురవెల్లి జాతరకు వేలాదిమంది భక్తులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారు. ఇప్పటివరకు ప్రధానంగా బస్సు రవాణాపై ఆధారపడిన భక్తులకు ఇకపై రైలు సౌకర్యం అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సోమవారం తన ఎక్స్ ఖాతాలో వివరాలు పంచుకున్నారు.కొమురవెల్లిలో నిర్మాణంలో ఉన్న కొత్త రైల్వే హాల్ట్ స్టేషన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ స్టేషన్‌లో రైళ్లు త్వరలో ఆగుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టు పనులు 95 శాతం పూర్తయ్యాయని.. కేవలం ఐదు శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు.




ఇప్పటికే ప్లాట్‌ఫాం షెల్టర్, హై లెవల్ ప్లాట్‌ఫాం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం స్టేషన్ భవనం ఆర్కిటెక్చరల్ పనులు జరుగుతున్నాయి. ఈ రైల్వే హాల్ట్ స్టేషన్ అందుబాటులోకి వస్తే, హైదరాబాద్ సహా పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత సులభమవుతుంది.కొమురవెల్లి రైల్వే ప్రాజెక్ట్, భక్తులకు సులభమైన రవాణా మార్గాన్ని కల్పించడమే కాకుండా.. స్థానిక రవాణా వ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్టు.. ముఖ్య ఆధ్యాత్మిక కేంద్రాలను అనుసంధానించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని చాటి చెబుతుందని కిషన్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. దేశంలోని మతపరమైన ప్రదేశాలను రైలు మార్గాలతో అనుసంధానించడం ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది ఒక నిదర్శనం. త్వరలోనే ఈ హాల్ట్ స్టేషన్ అందుబాటులోకి వచ్చి.. భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనుది.ఇదిలా ఉండగా.. కొమురవెల్లి వద్ద కొత్త హాల్ట్ స్టేషన్ నిర్మాణానికి గతేడాది రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతి మంజూరు చేసింది. ఇది మనోహరాబాద్– కొత్తపల్లి మార్గంలో.. లక్డారం, దుద్దెడ స్టేషన్ల మధ్య ఉంది. కేంద్రప్రభుత్వం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ అప్పుడు కిషన్ రెడ్డి.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. 'ఈ రైల్వే స్టేషన్ కొమురవెల్లి మల్లన్న భక్తులకు ప్రధాని మోదీ ప్రభుత్వం ఇచ్చిన బహుమతి.. ఇది ప్రతి సంవత్సరం జాతరను సందర్శించే లక్షలాది మంది భక్తులకు ప్రయోజనం చేకూరుస్తుంది' అని ఆయన అన్నారు.

# పీడిస్తున్న ఎరువుల కొరత

అదిలాబాద్, ఆగస్టు 19, మంచిర్యాల జిల్లా సహా రాష్ట్ర వ్యాప్తంగా రైతులపై కొత్త రకమైన భారం పడుతుంది. వ్యవసాయానికి అవసరమైన ప్రధాన ఎరువులు(యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, పొటా ష్ ) కావాలంటే వాటితో పాటు లింకు ప్రోడక్ట్స్ తప్పనిసరిగా కొనాలంటూ బలవంతపు షరతులు విధిస్తున్నారు వ్యాపా రులు, కంపెనీ నిర్వాహకులు.దీనితో రైతులపై భారం తప్పడం లేదు. లింకు వద్దంటే హోల్ సేల్ వ్యాపారి ఎక్కువ ధరకు ఎరువులను రిటైలర్ కి పంపిస్తుండటంతో రైతులకు మరికొంత కలిపి అమ్ముతున్నారు. ఏ లారీలోనైనా ప్రధాన ఎరువుకు 10 నుంచి 15 శాతం లింకు ఎరువులను పంపుతున్నారు.హోల్ సేల్ వ్యాపారులు రిటైల్ డీలర్లకు లింకు పెడితే.., ఎరువుల దుకాణాల్లోకి వెళ్లిన రైతుకు, ఒక సంచి యూరియా కావాలంటే, ఫలానా బయో ఫర్టిలైజర్ కూడా కొనాలని, డీఏపీకి తోడు ఈ బలం ప్రొడక్టు తీసుకో వాలి అని చెప్పే పరిస్థితి ఏర్పడింది. సొసైటీలకు వస్తున్న ఎరువులు కొంతే అవుతుండటంతో రైతులు ప్రైవేటులో తీసుకోవాల్సిన దుస్థితి. దీనితో రైతు వద్దకు వచ్చిన ప్రధాన ఎరువు బిల్లు కంటే, లింకు ప్రోడకట్స్ వల్లే మొత్తం ఖర్చు రెండు నుంచి మూడు రెట్లు పెరుగుతోందని బాధపడుతున్నారు.తులకు అంటగడుతున్న చాలా ప్రొడక్టులు ఏ ఉపయోగం ఇవ్వకపోవడంతో రైతు పెట్టిన ఖర్చు వృధా అవుతోంది. దీనితో ఎరువులకే అదనపు ఖర్చు పెట్టిన రైతు విత్తనాలు, పురు గు మందుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మరోవైపు సరైన ఎరువులు సమయానికి అందకపోవడంతో పంట దిగుబడి తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లింకు ప్రొడక్టులపై 40 నుంచి 60 శాతం వరకు లాభం వస్తుండటంతో వాటిని బలవంతంగా రైతులపై మోపుతున్నారని సమా చారం. కంపెనీ టార్గెట్లు నెరవేర్చడమే లక్ష్యం గా వ్యాపారులు రైతును వంచిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కంపె నీలు ఇచ్చే అవసరం లేని లింకు ప్రొడక్టులను అమ్మడం వల్ల హోల్ సేల్ డీలర్లకు కమీష న్లు, విహారయాత్రల,అధిక మొత్తంలో ప్రొడక్టు అమ్మితే తక్కువ ధరకు ఎరువులను ఇవ్వడమో లేదా ఒక ప్రొడక్టుకు మరో ప్రొడ క్టు ఉచితంగా ఇస్తుండటంతో వ్యాపారులు సైతం రైతులకు లింకు పెట్టి ఎరువులను విక్రయిస్తున్నారు. దీనితో అటు కంపనీలకు, ఇటు వ్యాపారులు లాభాలు గడిస్తున్నారుఎరువులు హోల్ సేల్ వ్యాపారులపై సం బంధిత శాఖ అధికారులు దృష్టి పెట్టకపోవడంతో వారు ఆడిందే ఆటలా సాగుతోంది.

లింకు పెడుతున్నారని రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చినా, సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. చాలా సందర్భాల్లో తనిఖీలు జరిగినా అవి కేవలం ఫార్మాలిటీగానే ముగించేస్తున్నారు. కేసులు చేసుడే మరచిపోయారు. దీనితో లింకు ఎరువుల దందా నిరాటంకంగా కొనసాగుతోంది.వ్యాపారుల ఇన్ వాయిస్‌లు పరిశీలించి, అవి ఎక్కడికి పంపుతున్నారు, ప్రధాన ఎరువుకు లింకు ప్రొడక్టు ఏం పెడుతున్నారు, రైతులు వాటిని కోరుకుంటున్నారా! రైతులు అడగని వాటిని బిల్ చేసి రిటైలర్‌కు పంపి ఎందుకు రైతులకు అంటగడుతున్నారో అనే కోణంలో సంబంధిత శాఖ అధికారులు ఎందుకు విచారణ జరపడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు.వ్యవసాయాన్ని లాభదాయకం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నామనే మాటలకూ ఈ లింకు దందా పెద్ద సవాలుగా మారింది. అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే, రైతులపై పడుతున్న భారాలు మరింత పెరిగే ప్రమా దం ఉందని యువ వ్యవసాయ రైతులు అభిప్రాయపడుతున్నారు.ఇ ప్పటికైనా సం బంధిత శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### వరదలో చిక్కుకున్న నలుగురిని ప్రాణాలతో కాపాడిని ఎన్డీఆర్ఎఫ్

ములుగు ,ఎస్ఎస్ తాడ్వాయి మండలం కలువుపల్లి గ్రామంలో సోమవారం పశువులను మేపుటకు వెళ్ళిన రామయ్య, చేపలు పట్టడానికి వెళ్ళిన పి. సాయికిరణ్, రాజబాబు, పి. రాములు సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. వాగు ప్రవాహం పెరుగుతూ పోతుండగా గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మార్వో సురేష్, కలెక్టర్ గారి ఆదేశాల మేరకు రాత్రి 11 గంటలకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలకు సమాచారం ఇచ్చారు. ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ నేతృత్వం లో ఎన్టీఆర్ బృందం ఘటన స్థలానికి చేరుకున్నాయి. వాగు ప్రవాహం ఎక్కువ ఉండటం తో తాడు సాయంతో వాగు దాటి మొదట పశువుల కాపరి రామయ్యను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. అంతటితో ఆగకుండా వాగు నుండి కిలో మీటర్ ముందుకు పోయి సాయికిరణ్, రాజాబాబు, రాములను గుర్తించి వారిని సురక్షితంగా వాగు దాటించారు.

# రోడ్డెక్కుతున్న రైతులు

హైదరాబాద్, ఆగస్టు 19, తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం యూరియా సంక్షోభంలో చిక్కుకుంది. విస్తారం వర్షాలు పడుతున్న ఈ సమయంలో రైతులు యూరియా కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నారని, వ్యాపారస్తులు సైతం కృత్రిమ కొరత సృష్టించే అవకాశాలున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రానికి కేటాయించాల్సిన వాటా కేటాయించే విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాల్ని ఎండగడుతూ, ఒకవైపు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు డిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తీసుకోవచ్చే పనిలో ఉండగా, రాష్ట్రంలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రెస్ మీట్ పెట్టీ రాష్ట్రం నుంచి ప్రతినిధి వహిస్తున్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో పాటు బీజేపీ ఎంపీలపై విరుచుకుపడుతున్నారు. రాష్ట్రానికి తీసుకురావాల్సిన యూరియా కేటాయింపులను తీసుకు రావడంలో విఫలమయ్యారని, రైతుల బాధలు పట్టించుకోవడం లేదని విమర్శలకు దిగుతున్నారు. మరోవైపు ప్రస్తుత పరిస్థితిని అంచనా వేస్తూ యూరియా నిల్వలను ఏవిధంగా ఉపయోగించుకోవాలని విషయాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణరావుతో కలిసి కలెక్టర్లతో హుటాహుటిన వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడంతో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాలని ప్రభుత్వం చెబుతోంది.చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు.మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని తెలిపారు.మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నులయూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్

### యూరియ కొరత పాపం ఎవరిది



పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలన్నారుజియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం కూడా ఒక కారణమని చెబుతున్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని ప్రభుత్వం చెబుతున్నది.రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారు.వ్యవసాయం కోసం కేటాయించిన యూరియాను పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి సమాచారం ఉంది. వీటిని కట్టడి చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలకు పూనుకుంది. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్లు ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని,మండలాల వారీగా సాగుకు అనుగుణంగా ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని కూడా తెలిపారుప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా అని కూడా పరిశీలించాలన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని కూడా తెలిపారు.ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.

# నిద్రపోతున్న ఆరోగ్యశాఖ

**తెలంగాణలో భారీగా పెరిగిన అబార్షన్లు**

హైదరాబాద్, ఆగస్టు 19 సంతానం కోసం ఆరాటపడుతూ ఉండగా.. మరికొంతమంది సంతానం కావద్దని అబార్షన్లు చేసుకుంటూ ఉన్నారు. ఇలా చేసుకుంటూ ఉండే వారి సంఖ్య గతంలో కంటే ఇప్పుడు బాగా పెరిగిపోయిందని కొన్ని లెక్కలను బట్టి చూస్తే తెలుస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం 11 నుంచి 12 లక్షల వరకు అబార్షన్లు జరుగుతున్నట్లు కొన్ని లెక్కలను బట్టి చూస్తే అర్థమవుతుంది. అయితే ఇటీవల బయటపెట్టిన ఓ నివేదిక ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఎక్కువగా అబార్షన్లు పెరిగాయని తేలింది. ఆ వివరాలు లోకి వెళ్తే..కొంతమంది గర్భం వద్దనుకునేవారు.. ఇతర సమస్యలు ఉన్నవారు అబార్షన్లు చేయించుకుంటూ ఉంటారు. అయితే ఎక్కువ శాతం గర్భనిరోధం కోసమే అబార్షన్లు అవుతున్నట్లు తేలుతుంది. 2020–21 సంవత్సరంలో తెలంగాణలో 1578 అబార్షన్లు జరగగా.. 2024–25 సంవత్సరంలో 16,059 అబార్షన్లు జరిగాయి. అంటే గత మూడేళ్లలో 917% కేసులు పెరిగాయి. అదే ఆంధ్రప్రదేశ్లో 2024 –25 లో 10,676 కేసులు నమోదయ్యాయి. అబార్షన్లపై తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక అవగాహనలు కల్పిస్తున్నారు. గర్భం రాకుండా ఉండడానికి రక్షణ చర్యలు ఏర్పాటు చేసుకోవాలని చెబుతున్నారు. కొందరు అబార్షన్ల వైపు పోకుండా మాత్రాలను వేసుకోవాలని సూచిస్తున్నారు. కానీ అనుకోకుండా వచ్చిన గర్భం వల్ల కూడా ఈ కేసులు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రక్షణ చర్యలను ఏర్పాటు చేసుకోవడంలో విఫలమవుతున్నట్లు కనిపిస్తోంది.అయితే దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో అత్యధికంగా 25, 884 కేసులు నమోదయ్యాయి. అయితే అబార్షన్లు ఎక్కువగా కావడం వల్ల మహిళల్లో అనేక రకాల సమస్యలు వచ్చే అవకాశముంది. దీనిపై తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కానీ ఎక్కువ శాతం పట్టణాలు, నగరాల్లో ఉండేవారు అబార్షన్లు చేయించుకున్నట్లు తెలుస్తోంది. అనుకోకుండా కలయిక వల్ల లేదా కొన్ని రకాల కారణాల వల్ల ఆకస్మిక గర్భం రావడం.. దీంతో ఏం చేయాలో తెలియక అబార్షన్ కి మొగ్గు చూపడం వంటివి చేస్తున్నారు.గర్భం రాకుండా కొందరు అనేక మాత్రలు తీసుకుంటున్నారు. కానీ ఈ మాత్రల వల్ల తర్వాతి కాలంలో అండం విడుదల అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయన్న ప్రచారం ఉంది. ఫలితంగా అబార్షన్లు చేయించుకోవడమే సరైన మార్గమని అనుకుంటున్నారు.

# రేజింగ్ల రజ్ కలశ యాత్రకు ఘన స్వాగతం

పెద్దపల్లి ప్రతినిధి: పట్టణంలోని కమాన్ వద్ద రేజింగ్ల రజ్ కలశ యాత్రకు అఖిల భారత యాదవ మహాసభ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, తమ్మడబోయిన ఓదెలు యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కమాన్ నుండి జండా వరకు యాత్ర కొనసాగించిన అనంతరం కలశానికి వందనం చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన సైనికుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తలపెట్టిన యాత్రను ఉద్దేశించి పెద్దపల్లి మండలం మాజీ సైనికుడు మేకల విజయ్ కుమార్ యాత్ర విశేషాలను వివరించారు. 1962లో భారతదేశం, చైనాతో యుద్ధం చేస్తున్న సమయంలో చైనా సైనికులతో వీరోచితంగా పోరాటం చేసి సుమారు 3000 పైచిలుకు చైనా సైనికులను చంపి 114 మంది యాదవ సైనికులు వారి రక్తాన్ని చిందించి వీరమరణం పొందారని తెలిపారు. అట్టి రక్తంతో కలిసిన మట్టిని కలశంలో వేసుకొని దేశవ్యాప్తంగా పర్యటన చేస్తూ అహిర్ రెజిమెంట్ ను పునరుద్ధరణ చేయాలని గొప్ప సంకల్పంతో ఈ యాత్ర సాగుతున్నదని, ఈ యాత్ర భారతదేశ దేశభక్తికి సంబంధించిన అంశం అని, యాదవుల శౌర్యానికి ఒక ప్రతీకని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పోసాని శ్రీనివాస్ యాదవ్, రాజం మహంత కృష్ణ, అట్ల సాగర్ యాదవ్, మల్లేతుల నాగరాజు యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రవేట్ రణం

విశాఖపట్టణం, ఆగస్టు 19,విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. అయితే ఈ ప్లాంట్ విషయంలో మాత్రం కేంద్రం అనుసరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. దీంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది జరగదని అంతా భావించారు. కూటమి నేతలు సైతం స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ.. నమ్మకమైన ప్రకటనలు చేశారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిణామం జరిగింది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పలు విభాగాలను ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు జారీచేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రైవేటీకరణ లో భాగంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు మొదలయ్యాయి. కార్మికులు,ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్న నేపథ్యంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం అనుకున్నది సాధించి తీరుతుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అనేది ఇప్పటిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. అదే సమయంలో వివరణ కూడా ఇచ్చింది. ఒకవైపు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రకటనలు వచ్చాయి. మరోవైపు కేంద్ర మంత్రులు నేరుగా వచ్చి స్టీల్ ప్లాంట్ విషయంలో భరోసా ఇచ్చే ప్రయత్నాలు చేశారు. ప్లాంట్ ఉత్పత్తులకు సంబంధించి ఆర్థిక ప్యాకేజీ పదకొండు వేల కోట్ల రూపాయలను అందించింది కేంద్రం. దీంతో ప్రైవేటీకరణ అనేది నిలిచిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఆజాగా వెలువడిన ఒక నోటిఫికేషన్ సరికొత్త సమస్యను తెరమీదకు తెచ్చింది. అంచలంచెలుగా.. దశలవారీగా ప్లాంట్ ను ప్రైవేటు పరం దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. కర్మాగారాన్ని రక్షిస్తామని యాజమాన్యం ఒక వైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా.. మరోవైపు దశలవారీగా విభాగాలను

### 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన

ప్రైవేటీకరించేందుకు సిద్ధపడుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.స్టీల్ ప్లాంట్ లో చాలా రకాల విభాగాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులతో పాటు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యాళ్ల తరబడి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. అయినా సరే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఒక పద్ధతి ప్రకారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు కొన్ని విభాగాలను ప్రైవేటీకరించేందుకు వరుసగా నోటిఫికేషన్లు జారీచేసింది యాజమాన్యం. తాజాగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన విడుదల చేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెబుతోంది. ఇప్పుడు ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది.వాస్తవానికి ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని కూటమి నేతలు హామీ ఇచ్చారు. కేంద్రంలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై పవన్ కళ్యాణ్ సైతం గుర్తింపు కలిగిన నాయకుడిగా ఉన్నారు. ఆయన సైతం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తే ఊరుకోమని హెచ్చరించారు కూడా. ప్లాంటు భవితవ్యం పై చాలా రకాలుగా హామీలు ఇచ్చారు. మరింత కష్టపడి ప్లాంట్ ఉత్పత్తిని కూడా పెంచాలని సూచించారు. దీంతో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు ఉద్యోగులతో పాటు కార్మికులు. ఇలా చేస్తున్న క్రమంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేట్ పరం చేయడం మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకవేళ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే కూటమి నేతలపై సైతం ఒత్తిడి పెరగడం ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# చించినాడ బ్రిడ్జిపై ఆంక్షలు

రాజమండ్రి, ఆగస్టు 19, కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే వశిష్ట నదీపాయపై నిర్మించిన దిండి - చించినాడ బ్రిడ్జిపై ఈనెల 21 తేదీల్లో మొత్తానికి రాకపోకలు నిలిపివేస్తున్నట్లు అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు బైక్‌లు, కార్లు వెళ్లేందుకు అవకాశం ఇచ్చిన అధికారులు బ్రిడ్జీ బేరింగ్‌లు రీప్లేస్‌మెంట్ చేస్తున్న క్రమంలో ఆ రెండు రోజులు ఏ వాహనాలు వెళ్లేందుకు అవకాశం లేదని చెబుతున్నారు. దీంతో ఈ బ్రిడ్జిపై రెండు రోజుల పాటు మొత్తానికి రాకపోకలు బంద్ చేయనున్నారు.. వశిష్ట నదీపాయపై దిండి - చించినాడ ప్రాంతాలను కలుపుతూ 216 జాతీయ రహదారికి అనుసంధానించేలా అప్పటి దివంగత లోక్ సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి చొరవతో నిధులు సమకూరి 1995 లో నిర్మాణం మొదలు పెట్టిన ఈవంతెన నిర్మాణం పూర్తిచేసి 2001లో ప్రారంభించారు. దాదాపు 25 ఏళ్ల కాలం పూర్తయిన ఈ వంతెనకు అత్యవసర మరమ్మత్తులు చేపట్టాల్సిన పరిస్థతుల నేపథ్యంలో



మరమ్మత్తుల నిమిత్తం ఈ వంతెనపై రాకపోకలు పూర్తిగా తాత్కాలికంగా నిలుపుదల చేశారు. 216 జాతీయ రహదారిలో కీలక బ్రిడ్జిగా ఉన్న ఈ వంతెన పై వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేదించిన క్రమంలో అంబేడ్కర్ కోనసీమ నుంచి పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం, పాలకొల్లు, భీమవరం ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోనుండగా వంతెన మరమ్మత్తులు పూర్తయ్యే దాకా ఆర్టీసీ బస్సులు, ప్రయివేటు ట్రావెల్స్ బస్సులు, లారీలు, ఇతర భారీ వాహనాలు అన్నీ రావులపాలెం మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే వంతెన మరమ్మత్తులు జరుగుతున్నా కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలకు ఇలా లైట్ మోటారు వెహకల్స్‌కు రాకపోకలు సాగించేందుకు అవకాశం కల్పించిన నేపథ్యంలో కాస్త ఉపశమనం కలిగినట్లయ్యింది.. అయితే రెండు రోజులుపాటు మొత్తానికి ఏ వాహనాలకు పర్మిషన్ ఇవ్వకపోవడంతో హెవీ వెహికల్స్‌తోపాటు లైట్ మోటారు వెహికల్స్‌లో ఇటువైపుగా ప్రయాణాలు చేసేవారు కాస్త ఇబ్బందులు పడక తప్పని పరిస్థితి తలెత్తనుంది..దిండి- చించినాడ వంతెన సుధీర్ఘకాలంగా సేవలందిస్తోండగా ఈ వంతెనకు అత్యవసర మరమ్మత్తులు నిర్వర్తించాలని ఇటీవలే తనఖీలు చేసిన నిపుణుల బృందం హెచ్చరించింది.. దీంతో అప్పమత్తమైన అధికార యంత్రాంగం వెంటనే మరమ్మత్తులకు ఆదేశించింది.. దీంతో ఈ వంతెన మరమ్మత్తు పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు.. ఇప్పటికే మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న సాంకేతిక సిబ్బంది వంతెన బేరింగ్ రీప్లేస్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపింది.. దీనికోసం రెండు రోజుల పాటు వంతెనపై పూర్తిగా వాహనాల రాకపోకలు నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను మరమ్మత్తు నిర్వహణ సంస్థ కోరింది.. దీంతో బేరింగ్ రీప్లేస్‌మెంట్ మరమ్మత్తు పనుల నిమిత్తం పనుల చించినాడ వంతెన వద్ద ట్రాఫిక్ ఈనెల 21 తేదీ లలో రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పూర్తిగా ట్రాఫిక్కు ను నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ రహదారి ఆథారిటీ అధి కారులు మరియు రోడ్డు కాంట్రాక్టర్ బేరింగ్‌ల కొలతలు మరియు స్లీవ్ స్థానాల ధృవీకరణ కోసం స్పాన్‌లను ఎత్తివేయాలని ప్రతిపాదించారని ఆ దిశగా21 తేదీన రెండు రోజుల పాటు పూర్తి ట్రాఫిక్ నిలు పుదల కోసం అభ్యర్థించారన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ నిలు పుదల సమయంలో వాహనాల రాకపోకలను సజావుగా మళ్లించడం మరియు నిర్వహించడం కోసం సంబంధిత విభాగాలు, వాహన దారులకు అవసరమైన సూచనలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ యొక్క ట్రాఫిక్కు పూర్తి స్థాయి నిలుపుదల కొరకు సంబంధిత విభాగాలు పూర్తి సమన్వయం వహిం చాలని వాహనదారులు కూడా అధికారులకు పూర్తి గా సహకరించాలని ఈ ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..

వాహనాల దారి మళ్లింపు ఇలా..

హెవీ మోటార్ వెహికల్స్ కోసం కత్తిపూడి నుంచి నర్సాపురం/ భీమవరం వైపు ప్రయాణించే వారు

కత్తిపూడి– జగ్గంపేట రాజమహేంద్రవరం

పాలకొల్లు నర్సాపురం / భీమవరం వెళ్లాల్సి ఉంది..

# పడకేసిన అభివృద్ధే మైనస్



రాజమండ్రి, ఆగస్టు 19,వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై పడిన ముద్రను చెరిపేసుకోవాల్సి ఉంది. ఒకేసారి ఆయన ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో నెంబర్ వన్ గా నిలిచిన జగన్ డెవలెప్ మెంట్ విషయంలో మాత్రం వెనకపడ్డారనే చెప్పాలి. పోర్టులు, మెడికల్ కళాశాలలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేసినప్పటికీ ఆయనకు అభివృద్ధికి సంబంధించి మాత్రం బ్యాక్ బెంచ్ కే పరిమితమయ్యారు. ఆ ముద్రను మాత్రం చెరపేసుకోవాలని వైసీపీ కార్యకర్తలే కోరుతున్నారు. ముఖ్యంగా పారిశ్రామిక సంస్థలతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి పెట్టడంలో ముందుండేలా ఎన్నికల హామీలను అమలు చేయాలని కూడా కార్యకర్తలు కోరుకుంటున్నారు.. తన ఆలోచనలు ఎలా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను కూడా అనుసరిస్తానని చెప్పగలగాలి. మొన్నటి ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కూడా ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వచ్చినప్పటికీ జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని చెప్పి ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. అదే పంథాను జగన్ కూడా వచ్చే ఎన్నికల్లో అనుసరించి, ప్రజలకు వివరించగలిగితేనే ప్రజలు కూడా విశ్వసించే అవకాశముందని కార్యకర్తలు గట్టిగా నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లో హామీల విషయంలో ఎంత నిక్కచ్చిగా ఉంటారో అలాగే అభివృద్ధికి సంబంధించిన హామీలను కూడా జనం ముందుంచడంలో జగన్ ముందుండాలని క్యాడర్ కోరుకుంటుంది.ఒకరకంగా చెప్పాలంటే పోలవరం ప్రాజెక్టు విషయంలో జగన్ మనసులో మరో అభిప్రాయానికి తావులేదు. అదే సమయంలో రాజధాని అమరావతి విషయంలోనూ అదే స్టాండ్ ను బయటపెట్టగలగాలి. తాను అధికారంలోకి వచ్చినా అమరావతి రాజధాని నిర్మాణం కొనసాగుతుందని చెప్పాలి. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారు. గతంలో మూడు రాజధానులంటూ చేసిన ప్రతిపాదనను మూడు ప్రాంతాల వారు విశ్వసించలేదనడానికి గత ఎన్నికల ఫలితాలే ఉదాహరణ. వచ్చే ఎన్నికల్లోనూ దానిపై ఏమీ మాట్లాడకోకుండా తప్పించుకోవాలని చూస్తే ముఖ్యంగా మధ్య, ఎగువ మధ్య తరగతి, కోస్తాంధ్ర ప్రజల నుంచి జగన్ ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్న హెచ్చరికలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. మరి జగన్ తన వాదనకే కట్టుబడి ఉంటారా? లేదా? అన్నది ఆయనకే వదిలేయాల్సి ఉంది

# తాడిపత్రిలో టెన్షన్...

అనంతపురం, ఆగస్టు 19, తాడిపత్రి నియోజకవర్గం ఎప్పుడూ వార్తల్లోనే ఉంటుంది. అక్కడ ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ నిత్యం రగులుతూనే ఉంటుంది. మాజీ ఎమ్మెల్యేలు పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డిల మధ్య సవాళ్ల పర్వం నిత్యం నడుస్తూనే ఉంటుంది. ఈరోజుతో మొదలయిన యుద్ధం కాదిది. కొన్ని దశాబ్దాల నుంచి జరుగుతున్న వార్ కావడంతో దీనికి తెరపడే అవకాశం లేదన్నది వాస్తవం. అధికారంలో ఉన్నవాళ్లు రెచ్చిపోవడం, ప్రతిపక్షంలో ఉన్నవాళ్ల కొంత తగ్గుతుండటం ఇక్కడ మామూలుగానే కనపడుతుంది. 2019 ఎన్నికల వరకూ జేసీ కుటుంబానిదే తాడిపత్రిలో ఆధిపత్యం నడిచేది. అయితే ఆ ఎన్నికల్లో తొలిసారి అక్కడ వైసీపీ జెండా ఎగిరింది. కేతిరెడ్డి పెద్దారెడ్డి విజయం సాధించడంతో మొదలయిన యుద్ధం నేటికీ ముగియలేదు. మొన్నటి ఎన్నికల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు అస్మిత్ రెడ్డి ఎమ్మెల్యేగా తాడిపత్రిలో విజయం సాధించారు. ఇక అప్పటి నుంచి జేసీ ప్రభాకర్ రెడ్డి హవా మొదలయింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై తన అనుచరులతో కలిసి దాడి చేయడమే కాకుండా ఫర్నీచర్ ను కూడా ధ్వంసం చేశారు. వాహనాలతో పాటు ఫర్నీచర్ ను కూడా తగులపెట్టారు. ఆ సమయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రిలో లేరు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎక్కువ సమయం జేసీ ప్రభాకర్ రెడ్డి కుటుంబం హైదరాబాద్ లోనే ఉండేది. ఇప్పుడు తాడిపత్రిలో జేసీ కుటుంబం చేతిలోకి మళ్లీ రావడంతో ఆయన ఇక పెద్దారెడ్డిని అడగుపెట్టనివ్వడం లేదు.తాడిపత్రికి వచ్చేందుకు అనేకసార్లు కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రయత్నించినా పోలీసులు శాంతి భద్రతల సమస్య పేరు చెప్పి అడ్డుకున్నారు. ఆయనను జిల్లాలోని వేరే ప్రాంతానికే పరిమితం చేశారు. అయితే పెద్దారెడ్డి మాత్రం హైకోర్టుకు వెళ్లి మరోసారి ఆదేశాలు తెచ్చుకున్నారు. పోలీసులే దగ్గరుండి పెద్దారెడ్డిని తాడిపత్రికి తీసుకెళ్లాలని, ఆయనకు భద్రతను కల్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో నేడు తాడిపత్రికి పెద్దారెడ్డి చేరుకోనున్నారు. మరొకవైపు జేసీ ప్రభాకర్ రెడ్డి కూడా ఈరోజు తాడిపత్రిలో శివుడి విగ్రహాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని పెట్టారు. దీనికి పెద్దయెత్తున కార్యకర్తలు తరలి రావాలని కోరారు. దీంతో తాడిపత్రి లో టెన్షన్ నెలకొంది. పోలీసులు ఇద్దరి మధ్య నలిగిపోతున్నారు. కానీ మరోసారి పెద్దారెడ్డిని అడ్డుకోవడంతో ఆయన రాకపోవడంతో కొంత పరిస్థితులు సద్దుమణిగాయని పోలీసులు చెబుతున్నారు. మరోసారి జేసీ ప్రభాకర్ రెడ్డి దమ్ముంటే తాడిపత్రికి రా అని ఛాలెంజ్ విసిరారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై సీరియస్

విజయవాడ, ఆగస్టు 19,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మునుపటి మాదిరిలా లేరు. కఠిన నిర్ణయాలను తీసుకునేందుకు వెనకాడటంలేదు. అది పార్టీ నేతలు కావచ్చు. అధికారులు కావచ్చు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా పనిని బట్టి మాత్రమే చంద్రబాబు నాయుడు వారికి ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను వేగంగా అందిపుచ్చుకుని వెళ్లడంతో పాటుగా ముందుగా వెళ్లడమే కాదు సోషల్ మీడియాలో కూడా ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి వెళ్లగలిగేలా చూడగలగాలి. అలా కాకుండా నామ్ కే వాస్తే చేసిన వారిని ఎంపిక చేసి అవసరమైతే వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంచడానికి కూడా సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు పట్టుదలలు, పంతాలకు పోవడంతో పాటు కనీసం అవగాహన లేకుండా వ్యవహరించడం పార్టీకి తలనొప్పిగా తయారయింది. ఎమ్మెల్యేలు కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లకు కూడా గౌరవం ఇవ్వకుండా సోషల్ మీడియాకు ఎక్కుతుండటంతో పార్టీ పరువు బజారున పడుతుంది. ఇటువంటి వారిని కంటిన్యూ చేస్తే అసలుకే ఎసరు వస్తుందని చంద్రబాబు నాయుడుకు తెలియంది కాదు. అందుకే ఆయన ఇప్పుడు మౌనంగా ఉన్నప్పటికీ తలెగరేసి, కాలరెగరేసే నేతలను మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వారి వల్ల పార్టీకి జరిగే ప్రయోజనం కంటే నష్టం ఎక్కువని భావించినప్పుడు అంతకు మించిన కార్యాచరణ మరొకటి ఉండదు. సీనియర్ నేతలయిన దేవినేని ఉమ వంటి వారికి కూడా టిక్కెట్ ఇవ్వకపోయినా వారు పార్టీ లైన్ ను ధిక్కరించడం లేదు. అలాంటిది కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మాత్రం పార్టీ లైన్ ను ధిక్కరించడాన్ని మాత్రం చంద్రబాబు సహించలేకపోతున్నారు. మంత్రుల్లో కూడా కొందరు ఇలాగే వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వానికే మచ్చ తెచ్చి పెట్టేదిగా ఉంది. రాయలసీమ జిల్లాలు ఇందులో ముందున్నాయి. మిగిలిన ప్రాంతాల్లో ఉన్న ఎమ్మెల్యేలు ఒకింత సీనియర్లకు గౌరవమిస్తూ, పార్టీ నేతలను కలుపుకుపోతున్నా వారు జనంలో కలవలేకపోవడం నష్టాన్ని తెచ్చిపెడుతుండటం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించి పెట్టుకుంటున్నారు. వరసగా తప్పులను లెక్క వేస్తూ అవసరమైన సమయంలో నొక్కేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి ఎమ్మెల్యేలూ ఒళ్లు దగ్గర పెట్టుకోకుంటే.. సీటు చిరిగిపోవడం ఖాయమట. నివేదికలు ఓ ముగ్గురు టిడిపి నేతలపై చంద్రబాబు నివేదిక కోరారా? వారిపై చంద్రబాబు సీరియస్ గా ఉన్నారా? చర్యలకు ఉపక్రమించనున్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో చాలామంది ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని సర్వేల్లో స్పష్టం అవుతుంది. అటు చంద్రబాబు సైతం చాలామందిని హెచ్చరించారు. అయినా వారి పనితీరులో మార్పు రావడం లేదు. ఒకవైపు ప్రభుత్వ పెద్దలు కష్టపడుతున్నారని ప్రజల్లో ఒక సానుకూలత ఉంది. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై మాత్రం అందుకు పరిస్థితి విరుద్ధంగా ఉంది. ఈ తరుణంలో నిన్ననే మూడు ఘటనలు జరిగాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ మూడు వార్తలు చెవిలో పడ్డాయి. దీంతో తక్షణం నివేదిక ఇవ్వాలని చంద్రబాబు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. సదరు నేతల తప్పు అని తేలితే మాత్రం చర్యలకు ఉపక్రమించే అవకాశం కనిపిస్తోంది.ప్రస్తుతం మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. చంద్రబాబు సైతం ఢిల్లీ వెళ్ళనున్నారు. ఈ తరుణంలో ముగ్గురు ఎమ్మెల్యేలపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నసీర్( గడిచిన కొద్ది రోజులుగా వార్తల్లోకి ఎక్కారు. ఓ మహిళతో వివాహేతర సంబంధం సాధించి.. ఆ విషయాన్ని బయట పెట్టిందని ఆగ్రహంతో చంపేస్తానంటూ బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. బాధిత మహిళ సైతం నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను బెదిరిస్తున్న వీడియోలను సైతం ఆమె సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో ఒక్కసారిగా అధికార పార్టీ ఎమ్మెల్యే పై పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది.మరోవైపు టీడీపీ సీనియర్ నేత, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై కూడా ఇదే తరహా ఆరోపణలు వచ్చాయి. తన నియోజకవర్గ పరిధిలోని ఓ కేజీబీవీ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగికి ఫోన్ చేసి.. వాట్సాప్ వీడియో కాల్ చేయాలని కోరినట్లు సదరు బాధితురాలు చెబుతోంది. ఆ విషయాన్ని ఆమె ఆదివారం బయటపెట్టింది. తన మాదిరిగానే రవి చేతిలో చాలామంది మహిళలు ఇబ్బందులు పడ్డారని వాపోయింది.మరోవైపు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. పార్టీ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో విభేదాలు ఉన్నాయి. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ చిత్రానికి సంబంధించి ఆయన చేసిన ఆడియో సంభాషణ ఒకటి బయటకు వచ్చింది. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ విషయంలో టిడిపి అగ్ర నాయకత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అనుమానాలు ఉన్నాయి.

# అవినాష్ స్థానంలో సతీష్...

కడప, ఆగస్టు 19, సొంత నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డికి గట్టి షాక్ తగిలింది. పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలో ఆ పార్టీ అభ్యర్థి ఘోరంగా ఓడిపోయారు. కనీసం ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. టిడిపి అభ్యర్థికి ఆరువేలకు పైగా ఓట్లు వస్తే.. వైసీపీ అభ్యర్థికి 600 ఓట్లు మాత్రమే వచ్చాయి. పూర్తిగా అధికార దుర్వినియోగంతో టిడిపి గెలిచిందని వైసీపీ చెబుతోంది. అయితే పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడంతోనే తమకు సంపూర్ణ విజయం తగ్గిందని టిడిపి చెబుతోంది. అయితే వైసిపి ఆరోపిస్తున్నట్టు అధికార దుర్వినియోగం జరిగినా.. ప్రజలు ఈ స్థాయిలో తిరస్కరించడం మాత్రం వైసీపీకి మింగుడు పడడం లేదు. మరోవైపు భవిష్యత్తుపై ఆ పార్టీకి బెంగ కనిపిస్తోంది. స్వయంగా పార్టీ అధ్యక్షుడు నియోజకవర్గంలోనే ఓటమి ఎదురైందంటే.. మిగతా చోట్ల ఎలా ఉంటుందోనన్న చర్చ నడుస్తోంది. ఈ తరుణంలో సొంత జిల్లాలోని మార్పులకు జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.మొన్నటి సాధారణ ఎన్నికల్లో కడప జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం ఎదురయింది. పది అసెంబ్లీ స్థానాలకు గాను ఏడింట కూటమి విజయం సాధించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. రాజశేఖర్ రెడ్డి హవా ప్రారంభం అయిన తర్వాత కడప జిల్లా పై పూర్తి పట్టు కొనసాగుతూ వచ్చింది. అటువంటిది తొలిసారి భారీ ఓటమి ఎదురు కావడం ఆ పార్టీని ఆందోళనలో నెట్టింది. ముఖ్యంగా పులివెందులలో ఏకపక్షంగా గెలుపొందుతూ వస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎప్పుడూ రికార్డ్ స్థాయి మెజారిటీ సాధిస్తూ వచ్చింది. అటువంటిది ఓట్ల విషయంలో ఘోరంగా వైఫల్యం చెందడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. 2029లో ఇదే తరహా ప్రభావం ఉంటే మాత్రం ప్రమాదం తప్పదని అంచనా వేస్తోంది.మరోవైపు వివేకానంద రెడ్డి హత్య అంశం పులివెందులలో కచ్చితంగా పనిచేస్తుంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల కంటే.. జడ్పిటిసి ఉప ఎన్నికల్లోనే ఇది స్పష్టంగా కనిపించింది. అందుకే జగన్మోహన్ రెడ్డి జాగ్రత్త పడాల్సి వచ్చింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయనే పులివెందుల నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న ఐదేళ్లు ఇన్చార్జిగా ఆయనే కొనసాగారు. ఇప్పుడు కూడా ఆయనే కొనసాగుతున్నారు. అయితే పులివెందుల నియోజకవర్గంలో వివేకానంద రెడ్డి హత్య అంశం బాగా ప్రజల్లో ఉంది. అందుకే అవినాష్ రెడ్డి ఉంటే ఇబ్బందికర పరిస్థితులు తప్పవని జగన్ భావిస్తున్నారు. అందుకే ఆ నియోజకవర్గ బాధ్యతల నుంచి అవినాష్ రెడ్డిని తప్పిస్తున్నట్లు తెలుస్తోంది.

# పచ్చి బొప్పాయితో ఆరోగ్యంలో అద్భుతాలు జరుగుతాయ్.. ట్రై చెయ్యండి



మనకు శారీరక ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో బొప్పాయి ఒకటి. బొప్పాయిని పండుగా మాత్రమే కాదు పచ్చి బొప్పాయిని తినడం వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పచ్చి బొప్పాయిని కూర వండుకొని తింటే దానిలో ఉండే పోషకాలు మన శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. పచ్చి బొప్పాయిలో పపైన్ అనే శక్తివంతమైన దీర్ఘ ఎంజైమ్ ఉంటుంది. ఇది మన కడుపుబ్బరాన్ని తగ్గిస్తుంది. పచ్చి బొప్పాయితో బరువుకు చెక్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణశక్తిని పెంచడంలో ఎంతగానో దోహదం చేస్తుంది. పచ్చి బొప్పాయి లో ఉండే పోషకాలతోటి శరీర బరువు తగ్గే అవకాశం ఉంటుంది. పచ్చి బొప్పాయిలో క్యాలరీలు తక్కువగా ఉండి ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉన్న కారణంగా ఇది తినడం వల్ల కడుపు నిండుగా అనిపిస్తుంది. బొప్పాయి ఆకలిని నియంత్రిస్తుంది. దీని వల్ల శరీర బరువు తగ్గే అవకాశం ఉంటుంది. ఆ దర్శకుడితో డేటింగ్ కన్ఫర్మ్ చేసిన సమంత...? పచ్చి బొప్పాయిలో ఫుల్ పోషకాలు పచ్చి బొప్పాయి లో బీటా కేరోటిన్లు, విటమిన్ ఏ పుష్కలంగా ఉంటాయి. వీటివల్ల పచ్చి బొప్పాయి తింటే కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. పచ్చి బొప్పాయిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీనివల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. మన శరీరానికి పోరాడే శక్తిని ఇస్తుంది. పచ్చి బొప్పాయి లో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ అధికంగా ఉంటాయి. ఇవి న్యాచురల్ గా మన శరీరంలోని వ్యర్థాలను డిటాక్సిఫై చేస్తాయి. పచ్చి బొప్పాయితో డయాబెటిస్ కంట్రోల్ దీనివల్ల చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది. మొటిమలు తగ్గుతాయి. పచ్చి బొప్పాయి లో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కర స్థాయిలు కంట్రోల్లో ఉంటాయి. పచ్చి బొప్పాయి లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. పచ్చి బొప్పాయి లో విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్లు బీటా కెరోటిన్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సిడేటివ్ స్ట్రెస్ మరియు ఇంఫ్లేషన్ ను తగ్గిస్తాయి. రైతులకు గుడ్ న్యూస్.. రూ.5 లక్షల రణం.. 35 పైసాలే వడ్డీ..! 5 పచ్చి బొప్పాయిలో లివర్ క్లీన్ పచ్చి బొప్పాయిలో కాలేయాన్ని శుభ్రపరిచే గుణాలు మెండుగా ఉంటాయి. పచ్చి బొప్పాయి కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాన్ని తగ్గిస్తుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే పచ్చి బొప్పాయిని ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన శరీరానికి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.

# ఆవాలే కదా అని తీసి పారెయ్యకండి..



మన ఇళ్లల్లో దొరికే అనేక పదార్థాలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. అటువంటి వాటిలో ఆవాలు ఒకటి. ఆవాలు అధిక పోషకాలను కలిగి ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసిన క్యాల్షియం, ఫైబర్, రాగి, విటమిన్ లను అందిస్తాయి. ఆవాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరాన్ని ఇన్ఫెక్షన్ల బారి నుంచి కాపాడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా ఆవాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఆవాలతో ఆరోగ్య ప్రయోజనాలు ఆవాలు మన చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. ఆవాల గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఆవాల గింజలను ఆహారంలో భాగంగా చేసుకుంటే జీర్ణక్రియ పెరుగుతుంది. ఆవాలను ఆహారంలో తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆవాలలో ఉండే అధిక ఫైబర్ మలవిసర్జనను సక్రమంగా జరిగేలా చేస్తుంది. అలాగే ఆవాలలో ఉండే ఎంజైములు శరీర కార్యకలాపాలను మెరుగుపరిచి మనకు ఆరోగ్యాన్ని ఇస్తాయి. రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్'పై అల్లు అరవింద్ సెటైర్లు అవాలతో గుండెపోటుకు, చెడు కొలెస్ట్రాల్ కు చెక్ ఆవాలు మన హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆవాలు గింజలను తీసుకోవడం వల్ల ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీనివలన మన శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది ధమనులలో కొవ్వు పేరుకు పోవడాన్ని నిరోధిస్తుంది. ఆవాలు హృదయ వ్యాధులను తగ్గిస్తాయి. గుండెపోటు బారి నుంచి మనల్ని కాపాడతాయి. ఆహారంలో ఆవాలను భాగంగా చేసుకోవడం వల్ల ఎముకలు, దంతాలు బలపడతాయి. ఎముకలకు, చర్మానికి ఆవాలతో మేలు శరీరానికి కావలసిన సెలీనియం లభిస్తుంది. దీనివల్ల ఎముకల సాంద్రత మెరుగుపడుతుంది. దంతాల ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఆవాలు దంతాల నొప్పులను తగ్గించి చిగుళ్ల వాపులను నివారించి దంతాలకు బలాన్ని చేకూరుస్తాయి. ఇక ఆవాలు మన చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి. మన చర్మాన్ని తేమగా ఉంచేలా చేస్తాయి. ఆవాల గింజలను తీసుకోవడం వల్ల మొటిమలు తగ్గుతాయి. చర్మ రంధ్రాలలో పేరుకుపోయిన మురికిని ఆవాలు తొలగిస్తాయి. జుట్టు ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఆవాలలో ఉన్న విటమిన్లు, ఖనిజాలు చర్మానికి పోషణను అందిస్తాయి. అలాగే చర్మం వాపును, ఎరుపును తగ్గిస్తాయి. ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీనివల్ల చర్మం సాఫ్ట్ గాను ముడతలు లేకుండా ఉంటుంది. ఆవాలు మన జుట్టు ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఆవాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లతోపాటు కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్లు మన శరీరానికి కావలసిన పోషకాలను అందించి ఇవి జుట్టు ప్రకాశవంతంగానూ ఆరోగ్యంగాను పెరిగేలా చేస్తాయి. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "ఈ ఆకులు రోజూ తింటే డయాబెటిస్ తో సహా వందల రోగాలకు చెక్! " ఆవాలతో అద్భుతమే జరుగుతుంది ఆవాలతో తెల్ల జుట్టు సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. జుట్టు రాలే సమస్యల నుంచి కూడా ఆవాలు ఉపశమనం కలిగిస్తాయి. మొత్తంగా ఆవాలు చూడడానికి చిన్నగానే అనిపించిన మన శరీరానికి అవి పెద్ద ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. కనుక ఆవాలను చిన్నచూపు చూడొద్దు.

# ఈ ఆకులు రోజూ తింటే డయాబెటిస్ తో సహా వందల రోగాలకు చెక్!

తమలపాకులు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే బోలెడన్ని ఔషధ గుణాలు ఉన్న తమలపాకులు మన ఆరోగ్యం పైన మిరాకిల్స్ చేస్తాయి అని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. లెక్కకు మిక్కిలి అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టి మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే అద్భుతమైన ఔషధంగా తమలపాకులను చెప్పవచ్చు. అనేక అనారోగ్య సమస్యలకు సహజసిద్ధమైన వైద్యమైన తమలపాకులలో మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే ఎన్నో సుగుణాలు ఉన్నాయి. తమలపాకులలో గొప్ప ఔషధ గుణాలు తమలపాకుల్లో టానిన్లు, అల్కలాయిడ్ లు, ప్రోపీన్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. దీంతో తమలపాకులు మన శరీరంలో వాపులను. నొప్పులను తగ్గిస్తాయి. తమలపాకుల రసాన్ని మనం తీసుకుంటే అది మన మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణ సంబంధిత సమస్యలకు చక్కని పరిష్కారంగా కనిపిస్తుంది. శరీరంలో చిన్న చిన్న గాయాలకు తమలపాకు రసం రాసిన మంచి ఫలితం ఉంటుంది. ఇండస్ట్రీలో నెం.1 హీరో ఎవరో తెలుసా? తమలపాకులతో డయాబెటిస్ నియంత్రణ తమలపాకులు నోటి శుభ్రతను కాపాడతాయి. బ్యాక్టీరియాను అరికట్టి చిగుళ్ళు మరియు పళ్ళ ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. తమలపాకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతోపాటు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. డయాబెటిస్ పేషెంట్లకు తమలపాకులు ఓ గొప్ప వరంగా చెప్పవచ్చు. ఇక ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులతో బాధపడే వారికి ఆ నొప్పుల నుంచి తమలపాకులు ఉపశమనం కలిగిస్తాయి. సహజ యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్న తమలపాకులు ఆ పనిని చేస్తాయి. తమలపాకులతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు కూడా తమలపాకులు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి రక్తప్రసరణ మెరుగ్గా జరిగేలా చేసి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. తమలపాకులు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. కాలేయం ఆరోగ్యాన్ని కాపాడతాయి. అల్సర్లు రాకుండా చేస్తాయి. తమలపాకులో ఉండే అంటీ ఆక్సిడెంట్ల కారణంగా క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. తమలపాకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ లక్షణాలు కారణంగా వివిధ ఇన్ఫెక్షన్ల బారి నుంచి తమలపాకులు మనల్ని కాపాడతాయి. తమలపాకులతో సెక్స్ సామర్థ్యం పెంపు జలుబు, జ్వరం వంటి సమస్యలకు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. ఆస్తమా, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ ను తగ్గిస్తాయి. తమలపాకులు శారీరక ఆనందాన్ని పెంచుతాయి. తమలపాకులు సెక్స్ సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇచ్చే తమలపాకులను ప్రతీరోజూ పరిమితంగా తీసుకుంటే మంచి ప్రయోజనం తప్పకుండా ఉంటుంది.

# మంచిదే కదా అని బ్రౌన్ రైస్ ఎక్కువగా తింటున్నారా?



బ్రౌన్ రైస్ ఆరోగ్యకరమైన ఆహారం, ఇది అనేక పోషక విలువలను కలిగి ఉంది. ఇది తెల్ల బియ్యం కంటే తక్కువ ప్రాసెస్ చేయబడుతుంది, అందువలన దానిలో ఎక్కువ ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో ఫైబర్ , యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. మధుమేహాన్ని, అధిక బరువునియంత్రించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బ్రౌన్ రైస్ ఆరోగ్యకరమైనది అయినప్పటికీ, దానిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఆ దుష్ప్రభావాలను చూద్దాం.. బ్రౌన్ రైస్‌తో వచ్చే దుష్ప్రభావాలు: ఓనీతీవ బ్రౌన్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మంచిదే అయినప్పటికీ, ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ , విరేచనాలు వంటి సమస్యలు వస్తాయి. బ్రౌన్ రైస్‌లో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొన్ని ఖనిజాల శోషణను తగ్గిస్తుంది. దీని వలన ఐరన్, జింక్, కాల్షియం వంటి ఖనిజాల లోపం ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ రైస్‌లో ఆర్సెనిక్ అనే విషపూరిత మూలకం ఉంటుంది. ఇది ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హాని చేస్తుందిఆ దర్శకుడితో డేటింగ్ కన్ఫర్మ్ చేసిన సమంత...? బ్రౌన్ రైస్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. కొంతమందికి బ్రౌన్ రైస్ జీర్ణం కావడం కష్టంగా ఉంటుంది. దీని వలన కడుపు నొప్పి, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. కొంతమందికి ఈ రైస్ పడకపోవచ్చు. దీని వలన చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. బ్రౌన్ రైస్ కొన్ని రకాల మందులతో ప్రతిస్పందిస్తుంది . బ్రౌన్ రైస్ ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, దానిని మితంగా తీసుకోవడం ముఖ్యం. మీరు ఏదైనా మందులు వాడుతుంటే, బ్రౌన్ రైస్ తీసుకోవడానికి ముందు డాక్టర్‌ను సంప్రదించండి. ఖనీలివతీవట ఃఎ బ్రౌన్ రైస్ ను వివిధ రకాలుగా వండవచ్చు. దీనిని అన్నం, బిర్యానీ, పులావ్ , ఇతర వంటకాలలో ఉపయోగించవచ్చు. బ్రౌన్ రైస్ ను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే మితంగా వాడటమే ఆరోగ్యానికి అన్ని విధాల మంచిది.

# గుడ్డులోని పచ్చసొనను పక్కన పెడుతున్నారా? అయితే మీరు ఎంత నష్టపోతున్నారో తెలుసా?

గుడ్డులోని పచ్చసొనలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటుందని చాలా మంది నమ్ముతారు. దీని కారణంగా గుండె జబ్బులు వస్తాయని భావిస్తారు. కానీ ఇది నిజం కాదు. గుడ్డులోని పచ్చసొనలో ఉండేది మంచి కొలెస్ట్రాల్. ఇది గుండెకు హాని చేయదు. అంతే కాదు కొంతమంది పచ్చసొన బరువు పెంచుతుందని భావిస్తారు. కానీ ఇది కూడా నిజం కాదు. పచ్చసొనలో ప్రోటీన్ , కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి బరువును నియంత్రించడంలో సహాయపడతాయి. గుడ్డులోని పచ్చసొనలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. విటమిన్ ఎ, డి, ఇ, కె, బి విటమిన్లు, ఫోలేట్, కోలిన్ వంటి ముఖ్యమైన పోషకాలు పచ్చసొనలో ఉంటాయి. ఇవి శరీరం యొక్క సాధారణ పనితీరుకు అవసరం. 1. పోషకాలతో నిండినది: గుడ్డులోని పచ్చసొనలో విటమిన్ ఎ, డి, ఇ, కె, బి విటమిన్లు, ఫోలేట్ , కోలిన్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరం యొక్క సాధారణ పనితీరుకు అవసరం. ఆ దర్శకుడితో డేటింగ్ కన్ఫర్మ్ చేసిన సమంత...? 2. కంటి ఆరోగ్యానికి తోడ్పడుతుంది: పచ్చసొనలో లుటీన్ , జియాక్సంతిన్ అనే రెండు ముఖ్యమైన కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కంటికి చాలా మంచివి . వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత మరియు, కంటిశుక్లం వంటి సమస్యల నుండి రక్షించడంలో సహాయపడతాయి. 3. మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది: పచ్చసొనలో కోలిన్ అనే పోషకం ఉంటుంది, ఇది మెదడు అభివృద్ధికి, పనితీరుకు చాలా అవసరం. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి, అల్జీమర్స్ వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. 4. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది: గుడ్డులోని పచ్చసొనలో కొలెస్ట్రాల్ ఉంటుంది, కానీ ఇది ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు . గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. "మేక మాంసం తిన్న తర్వాత ఈ ఆహారాలు తిన్నారో.. మీ ఆరోగ్యం డేంజర్ జోన్‌లో పడ్డట్లే!" 5. బరువు నిర్వహణకు సహాయపడుతుంది: గుడ్డులోని పచ్చసొన ప్రోటీన్, కొవ్వుతో నిండి ఉంటుంది, ఇది కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది. ఇది బరువు నిర్వహణకు, అధికంగా తినడాన్ని నివారించడానికి సహాయపడుతుంది. 6. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: పచ్చసొనలో విటమిన్ ఎ , సెలీనియం వంటి పోషకాలు ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. 7. ఎముకలను బలపరుస్తుంది: పచ్చసొనలో విటమిన్ డి ఉంటుంది, ఇది కాల్షియంను గ్రహించడానికి , ఎముకలను బలపరచడానికి సహాయపడుతుంది. "రోటి పచ్చళ్ళలో ఫుల్ పోషకాలు.. రోటి పచ్చళ్ళతో ఆరోగ్య ప్రయోజనాలివే!" 8. చర్మం , జుట్టు ఆరోగ్యానికి తోడ్పడుతుంది: పచ్చసొనలో విటమిన్ ఎ , బయోటిన్ వంటి పోషకాలు ఉంటాయి, ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి చాలా మంచివి. గుడ్డులోని పచ్చసొన అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది పోషకాలతో నిండి ఉంది ,శరీరం యొక్క సాధారణ పనితీరుకు అవసరం. అయితే గుడ్డులోని పచ్చసొనను మితంగా తీసుకోవడం మంచిది. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించిన తర్వాత గుడ్డు తీసుకోవడం మంచిది.





# సినిమా



## నాని రచ్చకి సీట్లు చిరిగిపోయేలా..!



న్యాచురల్ స్టార్ నాని దసరా తర్వాత మళ్లీ శ్రీకాంత్ ఓదెల తోనే సినిమా చేస్తున్నాడు. ది ప్యారడైజ్ అంటూ మరో సరికొత్త సంచలనానికి రెడీ అవుతున్నాడు నాని. ఇప్పటికే ఫస్ట్ స్టేట్మెంట్ గా రిలీజైన ఈ సినిమా టీజర్ చూసి నాని ఫ్యాన్స్ అంతా వారెవా అనేశారు. ఇక నెక్స్ట్ మరో టీజర్ ని రెడీ చేస్తున్నారని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో నాని రెండు జడలతో కనిపించనున్నాడు. నాని 3 వేరియేషన్స్ ఉన్న రోల్స్.. ఈమధ్యనే ఆ జడల్ రోల్ ని పరిచయం చేస్తూ నాని సర్ ప్రైజ్ చేశాడు. ఐతే ఈ మూవీలో నాని 3 వేరియేషన్స్ ఉన్న రోల్స్ లో నటిస్తున్నాడట. ఈ 3 వేరియేషన్స్ లో కూడా అదిరిపోతాయని అంటున్నారు. అంతేకాదు నాని ఒక రోల్ లో నెగిటివ్ కూడా అప్పీల్ కూడా ఉంటుందట. కచ్చితంగా ఈ నెగిటివ్ షేడ్ ఉన్న పాత్రతో నాని తన వర్సటాలిటీ చూపిస్తాడట. ఈ సినిమాతో మరో బ్లాక్ బస్టర్ టార్గెట్ పెట్టుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెలకు ఫుల్ ఫ్రీడం ఇచ్చి సినిమాను తీయమంటున్నాడు. దసరా మేకర్స్ సుధాకర్ చెరుకూరినే ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఐతే నాని ప్యారడైజ్ లో హీరోయిన్ రోల్ ఎవరు చేస్తున్నారు అన్నది ఇంకా క్లారిటీ రాలేదు. ది ప్యారడైజ్ సినిమాలో నాని రోల్ తో నేషనల్ ఆడియన్స్ ని సైతం సర్ ప్రైజ్ చేస్తాడని అంటున్నారు. పీరియాడికల్ మూవీగా.. నాని నరిపోదా శనివారం తర్వాత ఈ మూవీ వస్తుంది. ది ప్యారడైజ్ సినిమా పీరియాడికల్ మూవీగా ఫ్యాన్స్ ని మెప్పిస్తుందని అంటున్నారు. నాని, శ్రీకాంత్ మరోసారి ఇద్దరు కలిసి వారి మాస్ చూపించబోతున్నారు. నాని మార్క్ ఎంటర్టైనింగ్ తో పాటు దసరాని మించి నెక్స్ట్ లెవెల్ మాస్ మూవీగా ప్యారడైజ్ వస్తుందని అంటున్నారు. నాని మాత్రం సినిమా మీద ఎన్ని అంచనాలు ఏర్పడినా కూడా దానికి తగినట్టుగా ఉండాలనే కృషి చేస్తున్నాడు. నాని ప్యారడైజ్ ఫస్ట్ గ్లింప్స్ తోనే సినిమా లోని మాస్ వైబ్ ఏంటన్నది చూపించాడు. తప్పకుండా ఫ్యాన్స్ కి ఇదొక మాస్ ఫీస్ట్ అందిస్తే మాత్రం నాని కెరీర్ లో మరింత జోష్ అందుకునే ఛాన్స్ ఉంటుంది. శ్రీకాంత్ ఓదెల ఈ సినిమా హిట్ కొట్టి మెగాస్టార్ చిరంజీవితో సినిమాకు రెడీ అవ్వాలని చూస్తున్నాడు. నాని ది ప్యారడైజ్ సినిమా 2026 మార్చి 27న రిలీజ్ లాక్ చేశారు. ఆ టైం లోనే గ్లోబల్ స్టార్ రాం చరణ్ పెద్ది సినిమా కూడా వస్తుంది.



## బన్నీతో మరో సీనియర్ స్టార్.. పట్టుబట్టి మరీ ఒప్పించిన అట్లీ!



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో భారీ ప్రాజెక్ట్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో హైయెస్ట్ బడ్జెట్ తో సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ బన్నీ- అట్లీ మూవీని నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సినిమా షూటింగ్ జెట్ స్పీడ్ లో జరుగుతోంది. సైన్స్ ఫిక్షన్ ఫాంటసీ యాక్షన్ డ్రామాగా రెడీ అవుతున్న ఆ సినిమాను అట్లీ ప్రతిష్ఠాత్మకంగా ప్లాన్ చేస్తున్నారు. అగ్రశ్రేణి తారలు, అంతర్జాతీయ సాంకేతిక నిపుణులను రంగంలోకి దించుతున్నారు. ఫిమేల్ లీడ్ రోల్ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె నటిస్తున్నట్లు కొద్ది రోజుల మేకర్స్.. పోస్టర్ తో అనౌన్స్ చేస్తున్న విషయం తెలిసిందే. దీపికపాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్, రష్మిక మందన్న, భాగ్యశ్రీ బోర్సే కూడా నటిస్తున్నారని తెలుస్తోంది. అదే సమయంలో సినిమాలో టాలీవుడ్ సీనియర్ నటి రమ్యకృష్ణ యాక్ట్ చేస్తున్నట్లు కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఒక ముఖ్యమైన పాత్ర కోసం అట్లీ పట్టుబట్టి మరీ ఒప్పించారని టాక్. బన్నీ తల్లిగా ఆమె కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. తొలిసారి వారిద్దరూ కలిసి వర్క్ చేయనున్నారు. నిజానికి.. ఇప్పటి వరకు అల్లు అర్జున్ ఏ సినిమాలోనూ రమ్యకృష్ణ నటించలేదు. మొదటిసారి ఆ ఫ్రెష్ కాంబో అట్లీ వల్ల సాధ్యమవుతోందని చెప్పాలి. ఒక్క సిట్టింగ్ లోనే అట్లీ నెరేషన్ కు మెచ్చి ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని వినికిడి. ప్రస్తుతం ముంబైలో షూటింగ్ జరుగుతుండగా.. అప్డేట్స్ అసలు పెద్దగా బయటకు రావడం లేదు. ఇప్పుడు అల్లు అర్జున్, మృణాల్ ఠాకూర్ పై సీన్స్ ను మేకర్స్ షూట్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పుడు రమ్యకృష్ణ కూడా సెట్స్ లో జాయిన్ అవ్వనున్నారని సమాచారం. ఆమెపై కీలక సన్నివేశాలు త్వరలో చిత్రీకరించనున్నారని సమాచారం. అయితే రమ్యకృష్ణ కీలక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకర్షించే అవకాశం ఉందని చెప్పాలి. కాగా, అల్లు అర్జున్, అట్లీ మూవీ రిలీజ్ డేట్ పై మేకర్స్ ఎలాంటి ప్రకటన చేయలేదు. 75 శాతం షూటింగ్ అయ్యాక డిసైడ్ చేయనున్నారని సమాచారం.

## కేతిక శర్మ బోల్డ్ ఆఫర్ కి నో చెప్పిందా?



ఢిల్లీ బ్యూటీ కేతిక శర్మ కెరీర్ ప్రారంభించి ఐదేళ్లు అవుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి ఐదారు సినిమాలు చేసింది. కానీ వాటిలో హిట్ అయినవి ఎన్ని అంటే? కనిపించడం కష్టమే. ఇటీవలే రిలీజ్ అయిన 'సింగిల్' మాత్రమే అమ్మడి కెరీర్ లో తొలి హిట్. ట్రయాంగిల్ లవ్ స్టోరీ లో కేతిక పాత్రకు మంచి మార్కు లే పడ్డాయి. చబ్బీ లుక్ లో యువతని ఆకట్టుకుంటుంది. నటనకు ఆస్కారం ఉన్న రోల్ కావడంతో అందరికీ కనెక్ట్ అయింది. దీంతో అమ్మడికి కొత్త అవకాశాలు ప్రారంభమైనట్లుకనిపిస్తుంది. ప్రస్తుతం రాజేష్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తోంది. అలాగే కోలీవుడ్ లో కూడా ఛాన్సులొస్తున్నాయి. అందం, అభినయ గల నాయిక కావడంతో ప్రోత్సహించే వారు వెంట పడుతుతున్నారు. ఈనేపథ్యంలో తాజాగా టాలీవుడ్లో ఓ నిర్మాత అప్రోచ్ అయి ఓఛాన్స్ ఆఫర్ చేసాడుట. అయితే అది బోల్డ్ కంటెంట్ ఉన్న చిత్రం కావడంతో కేతిక స్టోరీ విని రిజెక్ట్ చేసిందిట. కథలో కేతిక పాత్ర బాగా బోల్డ్ గా ఉంటుందని.. ద్వితి యార్థం కథలో మరింతగా బోల్డ్ నెస్ హైలైట్ అవుతుందన్న కారణంగా తిరస్కరించినట్లు తెలిసింది. గాలి తీసేసిన కావడంతో ఆమె ఒప్పుకుంటుందని నమ్మకంతో సదరు దర్శక నిర్మాత కాన్ఫిడెంట్ గా ముందుకెళ్లినా? ఊహించని సమాధానం చెప్పిందని సదరు దర్శక నిర్మాత బయట చెబుతున్నాడు. దీంతో ఇప్పుడాయన మరో నాయికను వెతుక్కునే పనిలో ఉన్నట్లు తెలిపాడు. ఆ హీరో యిన్ కూడా అచ్చంగా కేతిక లుక్ లోనే ఉండే వాళ్లనే ఎంపిక చేస్తానంటున్నాడు. అలాంటి భామ దొరికితే ఒకే లేదంటే? కథలో మళ్లీ మార్పులు చేసి కొత్త భామ కోసం ట్రై చేస్తానన్నాడు. హీరోయి న్లను గుడ్డిగా నమ్మి ముందుకెళ్తే ఇలా ఉంటుంది? అన్నది ఇదో అనుభవంగా చెప్పుకొచ్చాడు. ఏనటి అయినా పోషించే పాత్ర మనసుకు నచ్చితేనే అంగీకరిస్తారు. మనసు చంపుకుని నటించడానికి ఏ నటి సాహసించదన్నది గుర్తించడం అంతే అవసరం.


## "ఇంకా నయం అమరేంద్ర బాహుబలి జై అనలేదు".. జాన్వీపై పంచ్‌లు!



: ఈ ఏడాది ఎప్పటిలానే శ్రీకృష్ణ జన్మాష్ఠమి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా సాగాయి. ఆగస్టు 15-17 మధ్య మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో ఆగస్టు 16న ప్రధానమైన జన్మాష్ఠమి పండగ. ఆరోజు ప్రత్యేకంగా వెన్నకుండ (బటర్ పాట్ బ్రేకింగ్) పగులగొట్టడం, పెరుగు కుండ (దహీ హండి) పగులగొట్టడం సహా సాంస్కృతిక కార్యక్రమాలు, కీర్తన్స్, భజన్స్, విద్యార్థుల కోసం కాంపిటీషన్స్ వంటి ఆచారాలతో దేవాలయాల్లో సందడి నెలకొంది. పిల్లలు పెద్దలు అందరూ సరదాగా ఈ ఉత్సవాలను ఆనందించారు. అనుష్క శర్మ- విరాట్ కోహ్లీ, షాహిద్ కపూర్- మీరా రాజ్ పుత్, హేమమాలిని కుటుంబం, ఉత్తరాదిన ఉన్న సింధీ కుటుంబాలు సహా చాలా మంది సెలబ్రిటీలు శ్రీకృష్ణ జన్మాష్ఠమిని ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఈ అసిస్టెంట్ అయితే శ్రీకృష్ణ జన్మాష్ఠమి ఉత్సవాలు తెలుగు రాష్ట్రాల్లోని గ్రామాల్లో పరిమితంగా కనిపించినా కానీ, మెట్రో అర్బన్ ప్రాంతాల్లో దీనికి అంతో ఇంతో ప్రాధాన్యత అయితే ఉంది. స్కూల్, కాలేజెస్ లో ఈ ఉత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. జన్మాష్ఠమి భారతీయ సాంప్రదాయం సంస్కృతిని అత్యుత్తమ రీతిలో ప్రదర్శించే ఒక ఉత్సవం. ఇప్పుడు మహారాష్ట్రలోని ముంబైలో జరిగిన 'దహి హండి' కార్యక్రమంలో జాన్వీ కపూర్ అతిథిగా పాల్గొన్నారు. ఆగస్టు 29 న విడుదల కానున్న తన సినిమా 'పరమ్ సుందరి' ప్రచారంలో భాగంగా ఈ ఉత్సవాల్లో జాన్వీ సందడి చేసారు. వేడుకలో దహీ హండి మట్కీని పగులగొట్టే అవకాశం తనను వరించింది. కానీ ఆ సమయంలో జాన్వీ పండగ ప్రాశస్త్యంతో సంబంధం లేకుండా, 'భారత్ మాతా కీ జై' అంటూ నినదించడం ఆన్‌లైన్ లో మీమ్ ఫెస్ట్ కి దారి తీసింది. చాలామంది జాన్వీ కపూర్ నినాదాన్ని విమర్శించారు. ముంబైలోని ఘాట్కోపర్‌లో జరిగిన ఎమ్మెల్యే రామ్ కదమ్ దహి హండి కార్యక్రమంలో ఈ నినాదం హాస్యాస్పదం అయింది. కొబ్బరికాయను ఉపయోగించి మట్కిని పగులగొట్టిన తర్వాత 'భారత్ మాతా కీ జై' అని జాన్వీ నినదించింది. అయితే ఈ నినాదం స్వాతంత్ర్య దినోత్సవ నినాదమా? మీరు స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరయ్యారా? అంటూ కొందరు జాన్విని ఆటపట్టించారు. ఆ సమయంలో ఏమి చెప్పాలో తెలియక జాన్వీ అలా నినదించింది. ఇందులో ఎలాంటి వివాదం లేదు. అయినా నెటిజనులు మాత్రం యువనటిని ఆటపట్టించడంలో నిమగ్నమయ్యారు.

## చరణ్ ఫ్యాన్స్ పిచ్చెక్కి పోతారు

రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్నాడు. ప్రముఖ దర్శకుడు సుకుమార్ ప్రియ శిష్యుడు బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' సినిమాను చరణ్ చేస్తున్నాడు. గత కొన్ని నెలలుగా ఈ సినిమాపై అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. బుచ్చిబాబు మొదటి సినిమా 'ఉప్పెన'తో బాక్సాఫీస్ వద్ద సందడి చేశాడు. మొదటి సినిమాతో మరే దర్శకుడికి దక్కని రికార్డ్‌లు చాలానే బుచ్చిబాబుకు దక్కాయి. అందుకే ఎన్టీఆర్, చరణ్ వంటి స్టార్స్ సైతం ఆయన దర్శకత్వంలో సినిమాలను చేసేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఎన్టీఆర్‌తో సినిమా మొదలు అనుకున్నప్పటికీ కొన్ని కారణాల వల్ల సినిమా క్యాన్సల్ అయింది. వెంటనే రామ్ చరణ్‌తో బుచ్చిబాబు మొదలు పెట్టాడు. రెండో సినిమానే అయినప్పటికీ భారీ అంచనాలు ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈసినిమా ఉండబోతుందో! రామ్ చరణ్ కు జోడీగా జాన్వీ కపూర్ బుచ్చిబాబు ఈ సినిమాను విభిన్నమైన స్పోర్ట్స్ డ్రామాగా ప్లాన్ చేశారు. ఆకట్టుకునే కథ, కథనంతో ప్రేక్షకుల ముందుకు ఈ సినిమాను తీసుకు రావడం ఖాయం అని అభిమానులు ఎదురు చూస్తున్నారు. అంతే కాకుండా పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ నటించిన కారణంగా అంచనాలు భారీగా పెరిగాయి. ఈమె హీరోయిన్‌గా నటించిన దేవర సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు రామ్ చరణ్ కు జాన్వీ కపూర్ సరి జోడీ అని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. జాన్వీ కపూర్ ఎప్పుడు రామ్ చరణ్ కి జోడీగా నటిస్తుందా అని ఎదురు చూస్తున్న శ్రీదేవి ఫ్యాన్స్‌కి ఇది పెద్ద గుడ్ న్యూస్ అనడంలో సందేహం లేదు.



# రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి..

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్**

**ప్రాజెక్టులన్నీ గ్రౌండింగ్ అయ్యేవిధంగా అధికారులు పనిచేయాలి**

**పారిశ్రామికపార్కుల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి**

**ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యం, జీ.యంలతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మంత్రి టి.జి భరత్**

మంగళగిరి/కర్నూలు(విజయసారథి):ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యంలు, జీ.యంలతో మంత్రి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ కమిషనర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన



ప్రాజెక్టులపై చర్చించారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదన్నారు. ప్రతి కంపెనీ ప్రతినిధులతో నిరంతరం మాట్లాడి గ్రౌండ్ అయ్యేవిధంగా పనిచేయాలన్నారు. ఇందుకు తమ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి జిల్లాలో తప్పనిసరిగా డి.ఐ.పి.సి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే ల్యాండ్ కేటాయించి ఇంకా మొదలుపెట్టని ప్రాజెక్టులపై ఒకటికి రెండు సార్లు మాట్లాడాలన్నారు. అప్పటికీ ప్రాజెక్టు విషయంలో కదలిక లేకపోతే ల్యాండ్ క్యాన్సిల్ చేయాలని చెప్పారు. పరిశ్రమల కోసం తీసుకున్న భూముల్లో ఇతర కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు. కోర్టు కేసులపై కూడా మంత్రి ఆరా తీశారు. న్యాయ వివాదాలు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

# శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం

**ఆపదలో ఉంటే శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చు**

**మహిళలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి**

**మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ**




విజయవాడ,ఆగస్టు19:శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ అన్నారు. విజయవాడ వన్ టౌన్ లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం 'మహిళల సంక్షేమం, భద్రత, రక్షణ మరియు సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సమావేశం' జరిగింది. ఎన్టీయార్ జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత సంస్థ, ఉమెన్స్ స్టడీ సెంటర్ - కేబీఎన్ కళాశాల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎటువంటి ఆపదలో ఉన్నా శక్తి యాప్ లో సహాయం కోరవచ్చన్నారు. మహిళలు, బాలికలు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ఇటీ-వల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు డిజిటల్ భద్రతా చైతన్యం పెంచుకోవాలన్నారు. అవసరమైన సమయంలో ప్రభుత్వ హెల్ప్ లైన్స్, చట్టపరమైన రక్షణను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ అకౌంట్లు- సృష్టించి అపవాదులు వేయడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం చేయడం వంటి పై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ప్రత్యేక రక్షణ కోసం 181 హెల్ప్ లైన్ ద్వారా తక్షణ సహాయం పొందాలని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలు, కార్యక్రమాలు నిర్వహిస్తుందని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఇప్పటికీ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగు తున్నాయని, వాటి నివారణకు క్షేత్రస్థాయి నుండి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామని తెలిపారు. ఆడపిల్లలు, మహిళలపై అన్యాయాలు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పది మందికిపైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ఐసీసీ(ఇంటర్నల్ కం÷-లపైంట్స్ కమిటీ-) ఉండాలని డాక్టర్ రాయపాటి అన్నారు. పని ప్రదేశంలో మహిళా ఉద్యోగులు గౌరవంగా, భద్రంగా పనిచేసే వాతావరణం కల్పించడం ఆయా సంస్థల యాజమాన్యల బాధ్యత అని తెలిపారు. మహిళల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మహిళలు, బాలికల కష్ట సమయంలో సురక్షిత ఆశ్రయం, సహాయం పొందడానికి ఆశ్రయ గృహాలు, శక్తి సదన్ లు, సఖి సెంటర్లు, చైల్డ్ హోమ్స్ ఉపయోగపడుతున్నాయన్నారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ లో అన్ని సేవలు ఒకే చోట లభిస్తాయన్నారు. విద్యార్థులు తమ చదువు, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ప్రేరణనిచ్చారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, తాజాగా ప్రారంభించిన 'స్త్రీశక్తి పథకం' వాటిలో ముఖ్యమైనదన్నారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్, మహిళ పథకాలపై అవగాహన పెంచేలా రూపొందించిన పోస్టర్ ను డాక్టర్ రాయపాటి శైలజ విడుదల చేశారు. కార్యక్రమంలో రాధాకుమారి, జిల్లా మహిళా,శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి షెక్ రుఖ్సానా సుల్తాన్ బేగమ్, మహిళా కమిషన్ కార్యదర్శి అనురాధ, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, కార్యదర్శి,ప్రతినిధి టీ-.శ్రీనివాస్, మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన ఆటో డ్రైవర్లు తమ యొక్క సమరోడ్డెక్కిన ఆటో డ్రైవర్లు తమ యొక్క సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కి వినతి



కాకినాడ(విజయసారథి): కాకినాడ జిల్లా జగ్గంపేట లో ఆటో కార్మికులు రోడ్లపై నిరసన ర్యాలీ చేపట్టి జగ్గంపేట తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.తమ ఉపాధి కోల్పోతున్నామని ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయడంతోఆటో కార్మికులకు జీవనోపాధి లేక తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఆటో కార్మికులకు జగ్గంపేట లోని నిరసన ర్యాలీ చేపట్టారు. తొలుత మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుంచి కాకినాడ రోడ్ లో ఉన్న పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ చేసుకుంటా వెళ్లారు. అనంతరం జగ్గంపేట నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టి ఆటో కార్మికులకు న్యాయం చేయాలంటూ నినాదాలు పలికారు. దీనిలో భాగంగా జగ్గంపేటలో ఉన్న తహసిల్దార్ కి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల యూనియన్ సభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు రూ. 1500 ఇస్తామన్న పథకాన్ని మొదటగా ఆటో డ్రైవర్ భార్యలకు అమలు చేయాలని , గత 10 సంవత్సరాలు గా ఆటో ను నమ్ముకుని జీవన్ సాగిస్తున్నామని, ఉచిత బసు పథకం వల్ల తమకి జీవనోపాధి కోల్పోయామని ఇప్పటికైనా తమకి న్యాయం చేయాలని కోరారు. అనంతరం అక్కడ నుంచి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వద్దకు చేరుకుని తమ సమస్యలను తెలియజేశారు.

# సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు

**అవసరమైతే చట్టం తేవడానికి వెనకాడం**

**వైసిపి దుర్మార్గపు ప్రచారాలను అడ్డుకుంటాం**

**హోంమంత్రి వంగలపూడి అనిత**

అమరావతి,ఆగస్టు19: సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు- చేసి నిజానిజాలు పరిశీలిస్తాం అని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపానేతల్లో మార్పు రాలేదని అనిత అన్నారు. అమరావతి ముంపునకు




గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటు-కా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసని హోం మంత్రి అన్నారు. 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని.. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారామె. వీటిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలతో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీపై హోంమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు. అబద్దాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలోనూ అవే అవాస్తవాలను ప్రచారం చేశారని దుయ్యబట్టారు. ఉదయం లేచింది మొదలుకొని అమరావతి మునిగిపోయింది అని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో నిర్మాణాల వద్ద పునాదుల వద్ద కాస్త నీరు చేరవా అని ఆమె ప్రశ్నించారు. నెగిటివ్ యాంగిల్‌లో సోషల్ మీడియాలో ప్రోజెక్ట్ చేయడం దారుణమన్నారు. అమరావతి మహిళా రైతులు నాడు బయటకు వచ్చి పాదయాత్రలు చేసి అమరావతిని నిలబెట్టారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ అమరావతిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగిపోతుంది.. పొన్నూరు వైపు నీటిని డైవర్ట్ చేశారని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని అనిత ఫైర్ అయ్యారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## అమ్మవారికి అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర సమర్పణ

వేములవాడ,ఆగస్టు19: వేములవాడ రాజరాజేశ్వర ఆలయంలోని శ్రీ పార్వతి అమ్మవారి కోసం సిరిసిల్ల చేనేత కళాకారుడు నల్ల విజయ్ అగ్గిపెట్టెలో ఇమిడే పట్టు- చీరను తయారు చేశారు. ఈ పట్టు- చీరను మంగళవారం నాడు ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయికి అందజేశారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఇలా పార్వతి అమ్మవారికి పట్టు-చీరను సమర్పిస్తుంటానని నల్ల విజయ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసును లోతుగా దర్యాప్తు చేయాలి

**సుప్రీంలో సునీత లాయర్ వాదన**

**సునీత, ఆమె భర్త, సిబిఐ అధికారిపై కేసుల క్వాష్**

న్యూఢిల్లీల్లీ,ఆగస్టు19: వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని వివేకా కుమార్తె సునీత లాయర్ సిద్దార్థ లూథ్రా పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు- రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు- సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు- అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ..నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు- సాక్ష్యాలున్నాయని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

# అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు


**ఆరువేల విద్యార్థి వీసాల రద్దు**

వాషింగ్టన్,ఆగస్ట్19: సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు మరియు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు- సమాచారం. ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి' అని ఆ అధికారి చెప్పారు. మొత్తం ర్దదైన వీసాల్లో మూడింట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్ఎ 3బి కింద రద్దు చేసినట్లు- తెలిపారు. వీపాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడించలేదు.

# ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణమ్మ పరుగులు

**పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక జారీ**

విజయవాడ,ఆగస్ట్19: ఎగువ నుంచి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్



ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాటనుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఏపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

## కాంగోలో తిరుగబాటు దారుల కిరాతకం

**కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత**

కాంగో,ఆగస్ట్19: ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు-దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు.

## ఎన్నిక ఏదైనా పోటీకి సిద్దంగా ఉండాలి

**పార్టీ కార్యకర్తలకు బిజెపి అధ్యక్షుడు మాధవ్ పిలుపు**

పార్వతీపురం,ఆగస్టు19: సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ.. పోటీ- ఏదైనా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటీ- చేసేందుకు సిద్ధమవ్వాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన పర్యటించారు. ముందుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మాధవ్ మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉగ్రవాద కార్యకలాపాలను అణచివేస్తుందని మాధవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ...విజయనగరంతో పాటు- అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో ఉగ్రవాద కార్యకలాపాలు వెలుగు చూడడం ఆందోళన కలిగిస్తోంది. నిఘా వ్యవస్థలు మరింత జాగ్రుతితో వ్యవహరించాలి. బోగస్ ఓటర్ల విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలి. లేదంటే ఆయన జాతికి క్షమాపణ చెప్పాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తాం.

# కిరితారా రిసార్ట్స్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి(విజయసారథి):కిరితారా రిసార్ట్స్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామనిజిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మెస్సర్స్ కిరితార రిసార్ట్స్ చీఫ్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వి.సత్యనారాయణ,ఆర్కిటెక్ జి.గంగరాజు, టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్ లతో జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా టూరిజం రీజనల్ డైరెక్టర్ మెస్సర్స్ కిరితార రిసార్ట్స్ ను తిరుపతి జిల్లాలో ఏర్పేడు సమీపంలో ఐఐటీకి అతి చేరువలో 80 కోట్ల రూపాయల వ్యయంతో సుమారు 500 మందికి ఉపాధి కల్పించేలా ఈ ప్రాజెక్టును చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈనెల ఒకటవ తేదీన గండికోట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించి అవగాహన ఒప్పందాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అథారిటీ (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం) మరియు మెస్సర్స్ కిరితార రిసార్ట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,మేనేజింగ్ డైరెక్టర్ మధ్య కుదిరిందన్నారు. ఆ రిసార్ట్ నందు ఆసియాలోనే అతి పెద్దదైన స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేస్తున్నారని అలాగే లగ్జరీ సూట్స్,హిల్ వ్యూ విల్లాలు, క్లబ్ హౌస్ ఇండోర్ మరియు అవుట్డోర్ గేమ్స్ లు ఆడుకునేలా రిసార్ట్స్ ను రూపొందిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ ,తిరుపతి జిల్లాలో అన్ని వసతులతో, పర్యావరణ హితంతో కూడిన రిసార్ట్స్ ను ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆ సంస్థ యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ రిసార్ట్ ను త్వరితగతంగా నిర్మించి జిల్లాలోని ప్రజలతోపాటు తిరుపతికి విచ్చేయు పర్యాటకులకు సైతం అందుబాటులో తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వారికి సూచించారు. ఈ సందర్భంగా మెస్సర్స్ కిరితార రిసార్ట్స్ చీఫ్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం జనార్దన్ రెడ్డి, డైరెక్టర్లు కె. సుబ్బరాయుడు, ఈ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికైన వజ్రకరూరు సర్పంచ్

## క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి జాతీయ స్థాయి గుర్తింపును పొందడం పట్ల అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, వజ్రకరూరు సర్పంచ్ ఎం.మోనాలిసాకు అభినందనలు తెలియజేసిన రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సూర్య కుమారి, ఐఏఎస్

## జిల్లాను ఆదర్శవంతమైన బాలల & బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలనే చురుకైన పాత్ర పోషిస్తున్న జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ ను అభినందించిన మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్



అనంతపురం(విజయసారథి):భారత నాణ్యత మండలి దేశంలోని సర్పంచు లకు ఆన్లైన్లో నిర్వహించే 'సర్పంచ్ సంవాద్' పోటీల్లో అనంతపురం జిల్లా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మండ్ల మోనాలీసా జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయి గుర్తింపును పొందడం పట్ల అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు వజ్రకరూరు సర్పంచ్ ఎం.మోనాలిసాకు రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సూర్య కుమారి, ఐఏఎస్ అభినందనలు తెలియజేశారు.జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికైన వజ్రకరూరు సర్పంచ్.క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సర్పంచ్ సంవాద్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై జులై మాసానికి ఉత్తమ సర్పంచ్‌గా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మండ్ల మోనాలీసా ఎంపికైంది.ఈ సందర్భంగా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మండ్ల మోనాలీసా మాట్లాడుతూ తాను నిత్యం పట్టణంలో ఉన్న పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల తనిఖీకి వెళుతున్నానని తెలిపారు. ఇమ్యునైజేషన్ కార్యక్రమాల్లో పాల్గొనడం, ఇంటిగ్రేటెడ్, ఎస్సి బాలికల హాస్టల్స్, మోడల్ స్కూల్ హాస్టల్ ని తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. సాయంకాలం స్టడీ అవర్స్ ని, మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్నానని, నిత్యం పాఠశాలల్లో, మోడల్ కళాశాలలో విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతూ బాల్య వివాహాల నష్టాల గురించి, చదువుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు, ప్రస్తుత పరిస్థితుల గురించి అవగాహన కల్పిస్తుంటామని తెలిపారు. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సర్పంచ్ సంవాద్ యాప్ ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై జులై మాసానికి సంబంధించి 1:30 నిమిషాల నిడివి గల వీడియో ద్వారా తాము పాల్గొన్న కార్యక్రమాల వివరాలు జులై 31వ తేదీలోపు అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి జూలై మాసానికి సంబంధించి జాతీయస్థాయి పురస్కారానికి ఎంపికైనట్లు ఫోన్ రావడం జరిగిందన్నారు. మొదటి స్థానంలో జాతీయ స్థాయి పురస్కారం ఎంపికవడం పట్ల 35 వేల రూపాయల బహుమతిని అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు జిల్లా యంత్రాంగం ఇచ్చిన సూచనలతో తాను అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.జాతీయ స్థాయి గుర్తింపును పొందడంతో జిల్లా కలెక్టర్ మరియు వజ్రకరూరు సర్పంచ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు.జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన "సర్పంచ్ సంవాద్" పోటీలో చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి జాతీయ స్థాయి గుర్తింపును పొందడంలో ప్రశంసనీయమైన విజయాన్ని సాధించినందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఎం.మోనాలిసాకు రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సూర్య కుమారి, ఐఏఎస్ హృదయపూర్వక అభినందలు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మరియు వజ్రకరూరు సర్పంచ్ ను అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ లేఖ పంపించారు. అందులో అనంతపురం జిల్లాలో బాలలకు అనుకూలమైన పాలన దిశగా పంచాయతీని మార్గనిర్దేశం చేయడంలో మరియు మద్దతు ఇవ్వడంలో జిల్లా యంత్రాంగం యొక్క ప్రభావవంతమైన నాయకత్వాన్ని ఈ విజయం ప్రతిబింబిస్తుందని రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ తెలిపారు. నిరంతర మార్గదర్శకత్వం మరియు సమన్వయం ద్వారా, జిల్లా యంత్రాంగం గ్రామంలో బాలలకు అనుకూలమైన కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు, బాలల విద్య, బాల్య వివాహాల నివారణ, బాల కార్మికులు మరియు బాల యాచక నిర్మూలన మరియు పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం ఫిట్‌నెస్ మరియు యోగా కార్యక్రమాలను ప్రోత్సహించడం వంటి మిషన్ వాత్సల్య లక్ష్యాలను చురుకుగా ప్రోత్సహిస్తోందని రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ పేర్కొన్నారు.అంతేకాకుండా జిల్లా కలెక్టర్ మద్దతుతో అనంతపురం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు బాలల సంక్షేమం, రక్షణ కమిటీలు,బాల్య వివాహాల నివారణ వంటి కీలకమైన బాలల రక్షణ చట్టాలను అమలు చేస్తున్నాయని, ఇది రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ కృషిని కొనియాడారు.అనంతపురం జిల్లాను ఆదర్శవంతమైన బాలల, బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలనే దార్శనికతకు అనుగుణంగా, బాలల స్నేహపూర్వక కార్యకలాపాలను అమలు చేయడానికి గ్రామాలు మరియు మునిసిపాలిటీలకు మార్గనిర్దేశం చేయడంలో మరియు వాటిని బాలల, బాల్య వివాహ రహిత గ్రామాలుగా ప్రకటించడానికి కృషి చేయడంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ చురుకైన పాత్ర పోషించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ పేర్కొన్నారు.

# జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా,వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు(విజయసారథి):జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా,వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...సంబంధిత శాఖలు అన్నీ ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని పూర్తిస్థాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..యూనివర్సిటీలు , కాలేజీలలో మత్తు పదార్థాల వినియోగంపై వర్క్ షాపులు, ర్యాలీలు తదితర అవగాహన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు మెడికల్ కళాశాలలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించి మత్తు పదార్థాల వినియోగం జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డివిజన్ల వారీగా ఈ అంశంపై తీసుకుంటున్న చర్యల గురించి సబ్ కలెక్టర్ ఆదోని, పత్తికొండ, కర్నూలు ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ ఆదోని మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... ఆదోని ఆర్ట్స్ కాలేజీలో అవగాహన కార్యక్రమాలు జరిపామని, కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆదోని ఆర్డీవో భరత్ నాయక్ లు మాట్లాడుతూ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని, ఈ క్రాపింగ్ సమయంలో అంతర పంటలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎక్సైజ్, రవాణా శాఖలు కూడా ఈ అంశంపై దృష్టి సారించి, తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.మత్తు పదార్థాలు సేవించేవారికి రిహాబిలిటేషన్ సెంటర్లో వైద్యం అందించి కౌన్సిలింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ, సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, సాగును పూర్తిగా నియంత్రించే విధంగా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు..కేసీ కెనాల్, బస్టాండ్ , రైల్వే స్టేషన్ లలో, రాత్రి సమయాల్లో పార్కులు, ఖాళీ ప్రదేశాలు, ఫ్లై ఓవర్ల లాంటి వాటిలో నిఘా ఉంచడం జరుగుతోందన్నారు.. మత్తు పదార్థాలు సేవించే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని తిరిగి మత్తుపదార్థాల వైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. రైల్వే, లోకల్ పోలీస్, ఈగల్ టీమ్స్, ఎక్సైజ్ సిబ్బంది టాస్క్ ఫోర్స్ గా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.. ఈగల్ ఎస్సై సుజన్ కుమార్ కేసుల వివరాలను వివరించారు.అనంతరం మత్తు పదార్థాల నిర్మూలనకు సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు ఆవిష్కరించారు.సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శాంతకుమారి, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, మెడికల్ కాలేజ్, వైద్య శాఖ అధికారులు, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డిగ్రీ కాలేజ్, జూనియర్ కాలేజ్ ల ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలి

## నేషనల్ హైవే పరిధిలో జరుగుతున్న రోడ్ల నిర్వహణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## కర్నూలు నగరంలో రోడ్లు, కాలువలు తదితర పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(విజయసారథి):రహదారుల్లో ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు కు సంబంధించిన ప్రతిపాదనలను జనరల్ బాడీ సమావేశంలో ఆమోదం తీసుకుని ప్రభుత్వానికి పంపాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అలాగే ఉల్చాల, గాయత్రి ఎస్టేట్ జంక్షన్ అభివృద్ధి పనులలో పురోగతి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.కర్నూలు నగరం లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళే మెయిన్ రోడ్ లలో గుంతలు పూడ్చే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.కిడ్స్ వరల్డ్ నుండి కలెక్టరేట్ రోడ్ విస్తరణ పనులకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ప్రభుత్వ సర్వజన వైద్యశాల, బళ్ళారి చౌరస్తా, బిర్లా కాంపౌండ్, కలెక్టరేట్ సర్కిల్ ప్రాంతాల్లో తోపుడు బండ్లు, ఆటోల వల్ల ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోందని, రద్దీని నియంత్రించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే రోడ్లపై చెత్త ఎక్కడంటే ఎక్కడ వేయకుండా పెద్ద పెద్ద డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసి, అందులో చెత్త వేసే విధంగా తగిన చర్యలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. బళ్ళారి చౌరస్తా నుండి బి క్యాంప్ వరకు ఉన్న డివైడర్ లకు ఆకర్షణీయంగా పెయింటింగ్ లు వేయించాలని, అదే విధంగా నగరంలో పారిశుధ్య కార్యక్రమాలు పక్కా గా జరిగే విధంగా 3 షిఫ్ట్ ల ప్రకారం 3 టీమ్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నేషనల్ హైవే, కడప పరిధిలో 16 బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఈ పనులు నిదానంగా జరుగుతున్నాయని, త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నేషనల్ హైవే, కడప పీడీ నీ ఆదేశించారు..ప్రమాదాల నివారణకు వీలుగా ఆర్ అండ్ బి ద్వారా జరిగే పనులకు డీఎంఎఫ్ నుండి నిధులు మంజూరు చేశామని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.




కొన్ని కొన్ని చోట్ల స్పీడ్ బ్రేకర్లు అవసరానికి మించి చాలా ఎత్తుగా పెడుతున్నారని, జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నిబంధనల ప్రకారం ఎంత పెట్టాలో, అదే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.అదే విధంగా పంచాయతీ రాజ్ పరిధిలో ఉన్న రోడ్లు పూర్తిగా పాడై ఉన్నట్లయితే, వాటిని ఉపాధి హామీ కింద చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు.జూలై మాసంలో జరిగిన ప్రమాదాల గురించి సమీక్షించారు.. ప్రమాదాలు జరిగిన చోట జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి, కమిటీ సూచనల మేరకు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఆలూరు నుండి కోడుమూరు రోడ్డు లో పెద్ద గుంతలు ఉన్నాయని, వాటిని పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఇన్స్టాల్ చేసిన సీసీ కెమెరాలలో కొన్ని కెమెరాలకు నిర్వహణ లేదని, నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు వీలుగా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రోడ్ సేఫ్టీ సమావేశంలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మే, జూన్, జూలై నెలలో ప్రమాదాలు బాగానే తగ్గాయన్నారు. ట్రాఫిక్ రూల్స్ కి సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ముఖ్యమైన కూడలిలో వీడియో రూపంలో ప్రదర్శించేందుకు వాహనాన్ని అందచేయాలని ఎస్పీ కలెక్టర్ ను కోరారు.సీ ఎస్ ఆర్ కింద వాహనం అందచేసే అవకాశాన్ని పరిశీలించాలని కలెక్టర్ నేషనల్ హై వే అధికారులకు సూచించారు.సమెవేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, పంచాయతీరాజ్ ఎస్ఈ మద్దన్న, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డిటిసి శాంత కుమారి, ఎన్ హెచ్ పిడి అశోక్ కుమార్, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాల నిర్వహణ

అనంతపురం(విజయసారథి):గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ రాకేశ్ కశ్యప్ తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం సింగంపల్లి తాండ గ్రామంలో బ్యాంకింగ్ సేవలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జి.నరేష్ రెడ్డితో కలిసి కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రీకెవైసి విధానం ను పరిశీలించారు.



ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమాల్లో ప్రతి గ్రామానికి ఒక బ్యాంకు బాధ్యత వహిస్తుందని, బ్యాంకు ఖాతాలు లేని వారికి బ్యాంకు ఖాతాలు తెరిపించడం, ఖాతా ఉన్నా వినియోగంలో లేకపోతే వారికి ఈ రీకేవైసీ చేయించడం తదితర సేవలు అందిస్తామని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన, రూపే కార్డు యాక్టివేషన్ గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి మొబైల్ కు వచ్చే ఎటువంటి లింకులకు స్పందించకుండా ఉండాలని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను లబ్ధి పొందాలంటే బ్యాంకు ఖాతా ఉంటే సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com